File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 16 సంచిక 277 * హైద్రాబాదు 22—10—1963 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

**గోలకొండ పత్రిక చందా రేట్లు**

| | | |
|---|---|---|
| సంవత్సరానికి | రు. | 27-00 |
| అర్ధ సంవత్సరానికి | ,, | 14-00 |
| 3 నెలలకు | ,, | 7-00 |
| విడికాపీ | 7 | నయాపైసలు |
| ఆదివారం సంచిక | 10 | ,, |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

**కారు అమ్మకం**

ఓవనర్ డ్రైవర్ అంబాసిడర్ మంచిస్థితిలో వున్నది. రిజిష్టర్డు అక్టోబర్ 60; మైలేజ్ 19,500; రు. 14,500/- దరఖాస్తులు సంపుటకు ఆఖరు తేది 27-10-63.

సంప్రదించండి : మిస్ మహమూద్
మహమూద్ హౌస్, యూసుఫ్‌గూడ
అమీర్‌పేట సమీపమున
ఫోన్ : 33791

# కామరాజ్ పథకం అమలుకు బక్షీ 11 సూత్రాల ప్రతిపాదన

## మెజార్టీ నిర్ణయానికి కట్టుబడనివారు సంస్థనుండి తొలగాలని వివరణ

### క్రమ శిక్షణ ముఖ్యమనీ పాలసీ నిర్ణయాలు అధిష్ఠానవర్గం బాధ్యతలోనివేననీ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 21

కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ పథకాన్ని అమలు పరిచే విషయంలో ఏకాదశ సూత్ర ప్రతిపాదననొకటి తాను అమలు పరిచేందుకై కామరాజ్ పథకపు అమలు వ్యవహారాల ఉపసంఘానికి నివేదిస్తానని కాశ్మీరు మాజీ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ నేడిక్కడ విలేఖరులకు తెలియ చేశాడు. కాంగ్రెసులోని భిన్నవాదులు కూడా మెజార్టీ నిర్ణయానికి కట్టుబడి వ్యవహరించాల్సిందేనని లేకుంటే సంస్థనుండి వైదొలగడమే మంచిదనీ కూడా బక్షీ అన్నాడు.

ఈవేళ బక్షీ గులాం మహ్మద్ విలేఖరులతో ముచ్చటిస్తూ పార్టీలో క్రమశిక్షణకు తాను అమిత ప్రాధాన్యం ఇస్తానన్నాడు. పాలసీ వ్యవహారాలు అమలు జరిపే ఏ విషయమైనా కాంగ్రెసుఅధిష్ఠానవర్గమూ, కార్యవర్గమూ నిర్ణయించాలనికూడా బక్షీ పేర్కొన్నాడు.

ప్రతి రాష్ట్రంలోనూ ముఖ్యమంత్రి లేదా మంత్రిమండలిలోని సీనియరు మంత్రి ఒకరు వారానికొకసారి ప్రజల్ని కలిసి వారి ఇబ్బందుల్ని ఫిర్యాదుల్ని తెలుసుకోడం మంచిదని తాను భావిస్తున్నట్లుకూడా బక్షీ అన్నాడు.

### శ్రీ ఆర్. కె. నెహ్రూ స్థానే శ్రీ ఎం. జె. దేశాయి

న్యూఢిల్లీ, అక్టో 21

ప్రస్తుతం విదేశాంగశాఖ కార్యదర్శిగా ఉంటున్న శ్రీ ఎం. జె. దేశాయి విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శిగా ఈ సంవత్సరం డిసెంబరు 5వ తేదీనుండి వ్యవహరిస్తారు. ఇప్పుడాపదవిలో శ్రీ ఆర్. కె. నెహ్రూ ఉన్నారు.

శ్రీ దేశాయి స్థానే విదేశాంగశాఖ కార్యదర్శిగా శ్రీ వై. డి. గుండేవియా, శ్రీ సి ఎస్. ఝా కామన్వెల్తు కార్యదర్శిగా జరిగిన నియామకాల్ని కూడా ప్రభుత్వం ఆమోదించింది.

### పోలీస్ మృత వీరులకు శ్రద్ధాంజలి

అమృత్‌సర్, అక్టో 21

లడాక్‌లో చైనా సైనికులతో జరిగిన పోరాటంలో అసువులకోల్పోయిన పోలీస్ సిబ్బందికి నేటి ఉదయము ఇక్కడ శ్రద్ధాంజలి సమర్పించ బడింది.

పోలీస్ దళాలు రెండు నిముషాలు మౌనాన్ని పాటించి మృత వీరులకు శ్రద్ధాంజలి ఘటించాయి. 1959 అక్టోబర్ 21న చైనా సైనికులు పది మంది పోలీస్ జవాన్‌ల చంపారు.

### నాసర్‌కు సుకర్నో సందేశం

బహుళ రెండవ తటస్థ రాజ్యాల సమ్మేళనాన్ని గురించి

కైరో, అక్టో 21

ఇండొనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో ప్రత్యేక ప్రతినిధి హోదాలో ఇండొనీషియా రిపబ్లికన్ రక్షణ దళం కమాండరు కర్నల్ మహ్మద్ సబూరు హఠాత్తుగా గత రాత్రి ఇక్కడికి వచ్చాడు. ఆయన తనవెంట ఇండొనీషియా అధ్యక్షునినుండి ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసరుకు ఒక సందేశం తెచ్చినట్లు తెలుస్తున్నది.

రెండవ తటస్థ రాజ్యాల సమ్మేళనాన్ని గురించిన ప్రతిపాదనయే ఈ సందేశానికి మూలమని అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నాయి.

### పట్టపగలు స్కూటరు చోరీ

హైదరాబాదు, అక్టో 21

ఈవేళ మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు సచివాలయ భవనాలకు ఎదురుగా ఉన్న ఒక కార్యాలయంముందు-పట్టపగలే-ఒక స్కూటరు దొంగిలించ బడింది. ఈ స్కూటరు మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. ప్రసాద రావుకు చెందింది.

### వారం దినాలుగా ఆదోనిలో ఇద్దరు కార్మికుల నిరాహార దీక్ష

ఆదోని, అక్టోబరు 21

ఆదోని స్పిన్నింగ్ మిల్లుల పాలక వర్గం సిబ్బంది యూనియన్ డిమాండ్లను నిర్లక్ష్యపరుస్తున్నందున ఐ.ఎన్.టి.యు సికి సంబంధించిన కుబ్బాజీ, దుర్గప్ప అను ఇరువురు కార్మికులు నిరాహారదీక్ష పూనారు. వీరి నిరాహార దీక్ష నేడు 8వ దినంలో పడింది.

# ఎన్.జి.ఓల వేతనాల తేడాలు

### ద్విసభ్య సంఘం నివేదిక త్వరలో అందనున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 21

నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల వేతన క్రమాల్లో కలతార తమ్యాలు వ్యత్యాసాలను గురించి ఇతర ఇబ్బందుల్ని గురించి పరిశీలించడానికి ఆర్థిక ప్లానింగ్ శాఖల కార్యదర్శులిద్దరూ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ద్విసభ్య సంఘం త్వరలోనే తమ నివేదికను అందజేయనున్నట్లు నేడు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నాడు-నవంబరు 1న-ఎన్.జి.ఓలు తలపెట్టిన "కోర్కెల దినం" గురించి ప్రస్తావిస్తూ ఈ వేళ విలేఖరులకు పైవిషయం వెల్లడించారు.

ప్రభుత్వం నియమించిన ద్విసభ్య సంఘం వివిధ సిబ్బంది సంఘాలను టీచర్లనూకూడా కలిసి నివేదిక తయ్యారులోఉందనీ నివేదిక అందితే ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈద్విసభ్యసంఘం ఏదోఒక విభాగపు సిబ్బందికి సంబంధించి ఏర్పడిందికాదనీ మొత్తం పరిపాలనా యంత్రాంగానికంతకూ దాని పరిశీలన వర్తిస్తుందనీ ఆర్థికమంత్రి అన్నారు.

సచివాలయంలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులకూ ఆంధ్ర ఉద్యోగులకూ మధ్య వేతనాల్లో తేడా ఉందనీ రాష్ట్రాల పునర్నిర్మాణ సమయంలో సచివాలయ అలవెన్సులు తెలంగాణ ఉద్యోగులకు అప్పటి హైదరాబాదు ప్రభుత్వం వేతనంలో కలిపి వేసినందున ఈ తేడా సంభవించిందనీ ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

నాల్గవ తరగతి ఉద్యోగులచే అధికారులు బలవంతాన సొంత పనులు నీచ కార్యాలు చేయించడం అరికట్టబడాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అంగీకరించారు. ఈ విషయములో ఒక జి. ఓ ఉందనీ ఏ అధికారికూడా చప్రాసీచేత సొంతపనులు చేయించుకోరాదనీ ఆర్థికమంత్రి అన్నారు.

# చైనా సభ్యత్వానికి ప్రాతికూల్యం పెంపు

### ఐక్యరాజ్యసమితిలో అల్బేనియా ప్రతిపాదనకు 57-41 ఓట్ల తేడాతో ఓటమి

న్యూయార్కు, అక్టో 21

క్యుమింగ్‌టాంగ్ చైనాప్రతినిధిని తొలగించి కమ్యూనిస్టు చైనా ప్రతినిధికి స్థానం కల్పించాలన్న ప్రతిపాదన ఈసారి కూడా ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభలో నేడు తోసిపుచ్చబడింది.

ప్రతిసంవత్సరమూ ఈ ప్రతిపాదనను రష్యా, భారతదేశాలు తెచ్చేవి. ఈ ఏడాది ఈ రెండు రాజ్యాలకూ చైనాతో ఏర్పడిన వివాదాల సందర్భముగా అవకాశం అల్బేనియాకు లభించింది. కొలంబియా ప్రతిపాదనను బలపరిచింది. అల్బేనియా కొలంబియాలు కలిసి చైనా సభ్యత్వానికి తెచ్చిన ప్రతిపాదన ఈ వేళ 57-41 ఓట్ల తేడాతో ఓడింపబడింది. 12 రాజ్యాలు ఓటింగులో పాల్గొలేదు.

ఓటింగు జరిగినప్పుడు ఇథోపియా హాజరుకాలేదు. చైనాసభ్యత్వానికి వ్యతిరేకంగావచ్చిన ఓట్లు క్రిందటేటి కన్న ఒకటి ఎక్కువగా ఉన్నాయి. క్రిందటేడు ఇదే ప్రతిపాదనను రష్యా తేగా 56-42 ఓట్లతేడాతో ఓడింపబడింది.

అల్బేనియా ప్రతిపాదనకు అనుకూలముగా ఇండియా, రష్యా, బ్రిటన్‌లు, ప్రతికూలముగా అమెరికా, ఫ్రాన్స్‌లు ఓటు చేశాయి.

### మహారాష్ట్ర ఎం. పి. మృతి

బొంబాయి, అక్టో 21

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా నుండి పార్లమెంటుకు ఎన్నికైన శ్రీ జి. హెచ్. దేశపాండే ఈ వేళ 61వ యేట ఒక నగర ఆసుపత్రిలో చనిపోయారు. ఆయన చాలా శాలముగా రుగ్మతతో ఉంటున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, 5 గురుకు మార్తెలు ఉన్నారు.

# చాక్నోట్ గ్రామం భారతభూభాగంలోదే

### పాకిస్తాన్ ఇటీవలి ఆక్షేపణ పత్రంలో అంతా అసత్యమేనని అభిజ్ఞులవెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 21

కాశ్మీరులో యుద్ధ విరమణ రేఖ సమీపానగల చాక్నోట్ గ్రామం స్పష్టంగా భారతాధీనంలో ఉన్న భూభాగంలోనే ఉన్నదని నేడు కేంద్ర విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఈ గ్రామాన్ని కాశ్మీరు ప్రభుత్వాధీనంలోకి తేవడానికిఇండియా ప్రయత్నిస్తున్నట్లు పాకిస్తాన్ ఒక ఆక్షేపణ పత్రం పంపిఉంది.

"వడ్లగింజలోది బియ్యపుగింజ"వలె ఉన్న ఈ వ్యవహారాన్ని కొండంతగా చేసి దుష్ప్రచారంచేస్తూ పాకిస్తాన్ ప్రభుత్వంఆందోళనకరంగా పత్రాలను అమెరికా, బ్రిటన్‌లకు పంపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

యుద్ధ విరమణ రేఖకు అవతల భారత భూభాగంలో ఉన్నప్పటికీ కొన్ని గ్రామాలమీద పాకిస్తాన్ అధీన ప్రాంతంలోని ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం అజమాయిషీ చేయగలదని పాకిస్తాన్ కాశ్మీర్ వ్యవహారాల మంత్రి హబీబుల్లాఖాన్ చేసిన ఒక ప్రకటనను గూర్చి కూడా విలేఖరులు నేడు విదేశాంగశాఖ ప్రతినిధినిప్రశ్నించారు.

పాకిస్తాన్ ప్రభుత్వం గతశనివారం నాడు పంపిన తాజా ఆక్షేపణపత్రాన్ని భారతప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ అందువల్ల తానేమీ ఇప్పుడే పాక్ మంత్రి ప్రకటనమీద వ్యాఖ్యానించదలచలేదనీ ఆయన అన్నారు. యుద్ధ విరమణరేఖకావల పాకిస్తాన్ తన దళాల్ని కేంద్రీకరిస్తున్న వార్తలేమైనా చేరాయాఅన్న ప్రశ్నకాయన ప్రస్తుతము అలాంటివర్తమానమేమీచేరలేదనిరి

చాక్నోట్ గ్రామం భారత భూభాగములోనే ఉన్నందున దాన్నిగురించి పాకిస్తాన్ తెస్తున్న ఆక్షేపణకు అభిజ్ఞ వర్గాలవారు ఎట్టి ప్రాముఖ్యమూ ఇవ్వడంలేదు.

**సెంట్రల్ రైల్వే**

**టెండర్ నోటీసు**

నాందేడ్ రైల్వే స్టేషన్ వద్ద 15-11-63 నుండి 2 సంవత్సరములు సైకిల్ స్టాండ్ నడుపుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు రిజిష్టర్డు పోస్టు, తిరుగు రసీదుద్వారా డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ అడ్రసుకు పంపించి కవరుపైన "నాందేడ్ వద్ద సైకిల్ స్టాండ్ కంట్రాక్టుకు టెండర్" అని వ్రాసి 5-11-63 వరకు అందునట్లు పంపవలెను. పూర్తి వివరములకు స్టేషన్ మాస్టర్, నాందేడ్, సెంట్రల్ రైల్వే లేక డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సికింద్రాబాద్‌తో సంప్రదించవలెను.

## హైదరాబాద్ నగరంలో జాతీయ సమైక్యతా దినం



(పై చిత్రం) జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భంగా రాజభవన్‌లో జరిగిన సమావేశంలో గవర్నర్ సతీమణి శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్ ప్రతిజ్ఞను స్వీకరించినప్పటి చిత్రం.

(దిగువ చిత్రం) 20 వ తేదీ సాయంత్రం గాంధీభవన్‌లోని ప్రకాశం హాలులో రాష్ట్ర సమాచారశాఖ, కేంద్రప్రభుత్వ క్షేత్ర ప్రచారశాఖల సంయుక్తాధ్వర్యాన జరిగిన సమావేశమందు మేయరు శ్రీ బనారీలాల్ గుప్త ప్రతిజ్ఞను స్వీకరింపజేసిన చిత్రం.



# మాస్కోలో సింహళ ప్రధానికిఘనస్వాగతం

### రష్యాకు సిలోన్ ప్రభుత్వ నేతరావడం చరిత్రలో ఇదే తొలిసారి

మాస్కో, అక్టోబరు 21

సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో బండారు నాయకే ఈ వేళ అధికార పర్యటనపై మాస్కోకు రాగా విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం ఇవ్వబడింది, సింహళ ప్రధాని రష్యా పర్యటనకు రావడం అసలు సింహళ చరిత్రలోనే ఇది తొలిసారి. విమానాశ్రయంలో రష్యా ప్రధాని కృశ్చేవ్ సతీసమేతంగా శ్రీమతి సిరిమావోకు స్వాగత మిచ్చాడు.

సింహళ ప్రధానికి స్వాగతమివ్వడానికి విమానాశ్రయానికి వచ్చిన వారిలో మాస్కోలోని సింహళరాయబారి, దౌత్య కార్యాలయసిబ్బంది, మాస్కోలోని సింహళపౌరులు కూడా ఉన్నారు.

ఈ సందర్భంగా కృశ్చేవ్ తన స్వాగత ప్రసంగంలోనూ శ్రీమతి సిరిమావో తన జవాబు ప్రసంగంలోను ఉభయదేశాలమధ్య స్నేహసంబంధాలను ప్రపంచశాంతికి ఆ రాజ్యాలు కావిస్తున్న కృషినీ అభినందించారు.

సింహళ-సోవియట్ జాతీయ గీతాలాపనలతో శ్రీమతి సిరిమావో సైనిక గౌరవ వందనాన్ని స్వీకరించారు. పిమ్మట సింహళ -సోవియట్ పతాకాలతో అలంకరించబడిన విడులగుండా ఆమె తన బసకు చేరుకున్నారు.

శ్రీమతి బండారునాయకే నేడు మర్యాదా సూచకముగా ప్రధాని కృశ్చేవ్‌ను, సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నేవ్‌నుకలిశారు. క్రెమ్లిన్ ప్రాసాదములో ఈరాత్రి ఆమెకు గౌరవార్థము ఇవ్వబడినవిందు కామెహాజరైనారు.

కృశ్చేవ్-సిరిమావో సమావేశము నేడు లాంఛనప్రాయమైనదనీ రేపటి నుండి ఉభయులూ చర్చలు ప్రారంభిస్తారనీ తెలుస్తున్నది.

సికింద్రాబాదులో ఉన్న కేంద్ర ప్రభుత్వ ఫిలిం డివిజన్ హైదరాబాదు కార్యాలయం మేనేజరుగా శ్రీ ఎ. కె. మెహరానుండి శ్రీ పి. యు. కె. మీనన్ 19వ తేదిన రిజి తీసుకున్నారు.

### బొగ్గు తెస్తున్న నౌక మునుక

మద్రాస్, అక్టోబరు 21

5111 టన్నుల సామాను వాహక నౌక భారత్ వీర్ మద్రాస్ రేవుకు ఐదుమైళ్ళు ఉత్తరముగా సముద్రంలో మునిగిపోయింది. ఇది కలకత్తానుండి బొగ్గును తీసుకోవస్తున్నది. దీనిలో 55 మంది సిబ్బంది ఉన్నారు.

### కేరళ అసెంబ్లీముందు ప్రదర్శనలు

కమ్యూనిస్టు ఎం. పి. శ్రీ ఎ. కె. గోపాలన్ నాయకత్వం

త్రివేంద్రం, అక్టో 21

కేరళ భూసంస్కరణల బిల్లుకు వ్యతిరేకంగా ఈ వేళ కేరళ శాసనసభ ముందు దాదాపు 200 మంది నల్లజండాలు, నల్లబ్యాడ్జీలు ధరించి ప్రదర్శనలు జరిపారు. ఈ ప్రదర్శనల్ని కర్షకనియమ సంరక్షణ సమితి ఆధ్వర్యాన నిర్వహించారు.

కమ్యూనిస్టు ఎం. పి. శ్రీ ఎ. కె. గోపాలన్ (ఆలిండియా కిసాన్ సభ అధ్యక్షుడు) ఈ ప్రదర్శనలకు నేడు నాయకత్వం వహించారు.

ప్రదర్శకుల్ని పోలీసులు సచివాలయం ఆవరణలోకి పోనీయలేదు, శాసనసభ సమావేశం అప్పుడు జరుగుతున్నది. అప్పటికుండి సాయంత్రం కూడా ఈ ప్రదర్శకులు సచివాలయం ముందు ప్రాణాలారంపకి ఉన్నారు.

# నవం 7 న ఆర్థిక మంత్రుల సమావేశం

### ప్రణాళికా పథకాలకై ద్రవ్య సేకరణ వనరులు, ధరల నిలకడ మార్గాల అన్వేషణకై

న్యూఢిల్లీ, అక్టోబరు 21

మూడవ ప్రణాళికలోని మిగతా సంవత్సరాలకై రాష్ట్రాలకు అదనముగా ద్రవ్యాన్ని సంపాదించే మార్గాల అన్వేషించడం ధరలుపెరగకుండా నిలకడగా ఉంచే మార్గాల వెదకడం కోసము నవంబరు 7వ తేదీన రాష్ట్రాలకు ఆర్థికమంత్రులు ఢిల్లీలో సమావేశమవుతున్నారు.

జాతీయాభివృద్ధి మండలిసమావేశానికి ముందు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఏర్పరుస్తున్న ఈ ఆర్థికమంత్రుల సమావేశం మూడవ ప్రణాళికలో ఇప్పటివరకు స్థాపించబడిన అభివృద్ధి ఇంకా పూర్తిచేయవలసిన లక్ష్యాల సమీక్షించుతుంది. దేశ ఆర్థికపరిస్థితి ఎలాఉన్నదో చర్చించి ఆర్థికపరిస్థితిని బాగుపరచేందుకు తీసుకోవలసిన చర్యలగూర్చి చర్చిస్తుంది.

రాష్ట్రాలు తమ ప్రణాళిక పథకాలకై వలసిన-త ద్రవ్యాన్ని ప్రోగు చేయగలుగడంలేదు. అదీకాక నిర్బంధ డిపాజిట్ల పథకాన్ని కొన్నివర్గాలకు లేకుండాచేయడంవలన రాష్ట్రాలకు నూరుకోట్లరూపాయల మేరకు రాబడిలో కొరత ఏర్పడుతున్నది. ఈ అంశాలన్నీ ఆర్థికమంత్రుల సమావేశములో చర్చకురాగలవు.

### శ్రీమతి అల్లూరి అన్నపూర్ణమ్మ ఎన్నిక

హైదరాబాద్, అక్టో 21

శ్రీమతి అల్లూరి అన్నపూర్ణమ్మ (కాం) రాష్ట్రశాసనమండలికి ఏర్పడిన ఖాళీలో పోటీలేకుండా ఎన్నికయింది.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మృతివల్ల ఈ ఖాళీ ఏర్పడిన సంగతి పాఠకులు ఎరుగుదురు. శ్రీమతి అన్నపూర్ణమ్మ వయస్సు 47సంవత్సరాలు.

### హిమాలయాలెక్కుతున్న ఇటాలియన్ బృందం

ప్రమాదంవల్ల ఇద్దరి మృతి

ఖాట్మాండు, అక్టో 21

హిమాలయా పర్వతాల్లోని లాంగ్‌తాంగ్ శిఖరాన్ని ఎక్కడానికి ప్రయత్నిస్తూ ప్రయాణం చేస్తున్న పదిమంది సభ్యుల ఇటాలియన్ పర్వతారోహక బృందంలో డా॥ సీజరేపోలంబే (27), జార్జియోరోసీ (28)లు చనిపోయారు.

శనివారంనాడు ఒక ప్రమాదంవల్ల ఈ ఇరువురూ మరణించారనీ మిగిలిన 8 మంది పర్వతారోహణ కృషినిరేపుకొనసాగిస్తారనీ తెలుస్తున్నది

### ఐరోపాకు పసిఫిక్ ప్రాంతానికి అణ్వస్త్ర వాహక క్షిపణులు

వాషింగ్‌టన్, అక్టో 21

ఐరోపాలోను, పసిఫిక్ ప్రాంతములోను గల పదాతి దళాలకు అదనముగా అత్యధునాతనశతఘ్నియూనిట్లను పంపిస్తున్నట్లు అమెరికా సైనిక శాఖ నేడు ప్రకటించింది.

ఈ దళాలకు అణ్వస్త్ర వాహక క్షిపణులూ, రాకెట్లు కూడా పంపబడుతున్నట్లు ఆ ప్రకటనలోఉంది, 75 మైళ్ళ దూరం వరకూ ప్రయోగార్హమైన అణ్వస్త్ర వాహక క్షిపణుల్ని ఎక్కువగా ఐరోపాలో ఏర్పాటుచేస్తున్నట్లు కూడా తెలుప బడింది. ఇలాగే కొత్తతరహా అణ్వస్త్ర రహితస్వయాచోదక శతఘ్నులను కూడా ఐరోపాకు, పసిఫిక్ ప్రాంతానికి పంపుతున్నట్లు అమెరికా సైనిక శాఖ తెలిపింది.

## చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో విజయదశమి పూజ

హైదరాబాద్, అక్టో 21

చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో నిజ ఆశ్వయుజ శుద్ధపాడ్యమి శుక్రవారం అక్టోబర్ 18 నుండి ఆశ్వయుజ శుద్ధదశమి ఆదివారం అక్టోబర్ 27 వరకు నవరాత్రోత్సవాలు జరుగుచున్నవి. స్వామివారి సేవలు శ్రీ మద్రామాయణ వేంకటేశ్వర మాహాత్మ్యం పారాయణము అనుదినం ఉదయం 6 నుండి 12 వరకు జరుగుచున్నవి. సాయంకాలము స్వామి వారి సేవలు జరుగుచున్నవి. అక్టోబర్ 27 ఆదివారం సాయంకాలం స్వామి వారిసేవ శమీపూజ లంకాదహనం బాణసంచాల కాల్పులు జరుగును.

## పరీక్షహాలు ప్రవేశానికి రిక్షావాని ఆటంకం

హైదరాబాదు, అక్టో 21

సప్లిమెంటరి హెచ్.ఎస్.సి. పరీక్షలకు కూర్చొన్న ఒక విద్యార్థిని పరీక్ష ప్రారంభం రోజున హాల్ టిక్కెట్టులో పేర్కొనబడిన పరీక్షా కేంద్రము కనుగొనలేక రిక్షావాని పేచికి గురియైన ఒక సంఘటనదృష్టికివచ్చినది. వాంపల్లి స్కూల్‌లో ఏర్పాటు చేయబడిన హెచ్.ఎస్.సి. పరీక్షా కేంద్రము కనుగొనలేక అక్టోబరు 15న విద్యార్థినులు మిక్కిలి అవస్థపడ్డారని తెలియుచున్నది. కేంద్రము కనుగొనుటకు ఒక పాఠశాల నుండి మరియొక పాఠశాలకు అభ్యర్థుల రిక్షాలు ఊరేగింపుమాదిరి తిరుగుచుండగా ఎట్టకేలకు కేంద్రము దొరికినదికాని ఒక విద్యార్థినికిహాలులో ప్రవేశించుటకు మరియొక పెద్ద ఆటంక మేర్పడినది. బాజార్ ఘాట్ నుండి బయలుదేరిన యీ యువతిపద్దా రిక్షా కిరాయకు నాల్గణాలు మాత్రమే ఉండెను. సెంటరువద్ద కుదుర్చు కొన్న నాల్గణాలు రిక్షావానికి ఆ విద్యార్థిని యివ్వలో, గారిక్షావాడు నానిని తిరస్కరించి చాలాచోట్లకు రిక్షా త్రిప్పినందుకు బక్క రూపాయి కిరాయ కావలెనని తగవుపెట్టెను. ఆ విద్యార్థిని నెరిగినవారెవరు లేనందున అప్పటికే 10 గంటలైనందున నిస్పృహ స్థితిలో ఉండగా, బయటనున్న మరియొక అభ్యర్థిని సోదరుడీ దృశ్యమును చూచి తక్కిన పన్నెండణాలు ఉదారముగా రిక్షావానికిచ్చుటచే ఆ విద్యార్థిని కాఖరున పరీక్షహాలు ప్రవేశము కలిగినదని తెలియవచ్చుచున్నది. నిబంధనల ప్రకారము అర్ధగంట ఆలస్యము అనుమతింపబడినదగుటచేఆలస్యమైనను పరీక్షలకు కూర్చొనే అవకాశము కలిగినది.

## ఆఫ్రికాఐక్యతా సంస్థ విదేశాంగ మంత్రుల సమావేశం

అల్జీర్స్, అక్టో 21

ఆఫ్రికా ఐక్యతాసంస్థకు చెందిన విదేశాంగమంత్రుల సమావేశం జరపాలని అల్జీరియా ప్రభుత్వం నిన్నఇక్కడ అధికారికంగా కోరినది.

## లండన్‌లో విదేశీ విద్యార్థుల కాలక్షేపానికి కొత్త కేంద్రం

బుధవారంనాడు ప్రారంభోత్సవం

లండన్, అక్టో 21

విదేశీ విద్యార్థుల సాంఘిక కార్యకలాపాలకూ, భాషలు నేర్చుకొనడానికీ ఉపయోగపడే కొత్త కేంద్రమునకు లండన్‌లో అక్టోబరు 23 న ఎడింబరో ప్రభువు ప్రారంభోత్సవము చేస్తారు.

బ్రిటిష్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఈ భవనంలో లండన్ ప్రాంతములోని నాలుగయిదువేల మంది విదేశీ విద్యార్థులకు సౌకర్యములుంటవి. పోర్టులేండ్ ప్లేస్- బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను ప్రధాన కార్యాలయమునకు ఎదుట నిర్మించిన పెద్ద భవనంలోని రెండుఅంతస్థులూ, పై అంతస్థులో కొంతభాగంలో యీ కేంద్రము ఉంటుంది. గ్రంథాలయమూ, పఠన మందిరములూ, భాషా పరిశోధనాలయాలూ, ఫలహారశాలవంటి సౌకర్యములన్నీ ఉంటవి.

విదేశీ విద్యార్థులతో పరిచయము ఏర్పరచుకొనడానికి వీలుగా కొంత మంది బ్రిటిష్ విద్యార్థులను కూడా ఆహ్వానించుతూంటారు ఈ కేంద్రమునకు.

బ్రిటన్‌లో విద్యాశిక్షణ పొందే విదేశీ విద్యార్థుల సంక్షేమం కోసము బ్రిటన్ అంతటా ఇంకా యింకా ఎక్కువ కేంద్రములను ఏర్పాటుచేయవలసి వచ్చినది. బ్రిటిష్ కౌన్సిల్ విశ్వవిద్యాలయములున్న పట్టణములు ఉన్న పట్టణములన్నింటిలోనూ ఉన్నవి ఇట్టి కేంద్రములు. ప్రధాన కేంద్రములోని కార్యములకు తోడుగా ఉండేందుకు విస్టర్, బ్రైటన్, స్వాన్‌సీలలో ఇటీవల ఇట్టి కేంద్రములను ఏర్పాటు చేసినారు.

శోభకృత్‌నామ సం॥ కార్తిక శు॥ పంచమి పూర్తి జ్యేష్ఠ శు॥ 7-26 తె వ 4-22 మొ: 6-9 వరకు (శాలివాహన శకము: 30-7-1885) 22-10-1968 మంగళవారము

> "భోగములు సంపరిత్యక్తములుగఁ జేసి కేవలాంగుడై నిర్మలభావయుక్తిఁ దపము గృహమున నేనియుఁ దత్పరతఁ జరించి సంసార జలధి దరించు నరుఁడు."
>
> —భారతము (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22 అక్టోబరు 1968

మంగళ వారము


## అల్జీరియా-మొరాకో సరిహద్దు వివాదం

—(o)—

సరిహద్దు ఘర్షణలు, సైనిక తిరుగుబాట్లు అరబ్ రాజ్యాలకు కొత్తగాదు. అశాంతి,అలజడులు, రక్తపాతాలు తరచుగా ఈదేశాలలో జరుగుతుంటాయి. ఈమధ్య మొరాకో-అల్జీరియాల మధ్య ఉన్నట్టుండి సరిహద్దువివాదము చినికి చినికి గాలివానగా మారినది. రెండు దేశాలు తీవ్రపోరాటంలో తగుల్కొన్నాయి. పరిస్థితులు ఇదే విధముగా కొనసాగిన ఈరెండు రాజ్యాలమధ్య కొనసాగుతున్న పోరాటం విస్తృత ప్రాతిపదికపై భీషణ యుద్ధముగా పరిణమిల్లే అవకాశము కలదు. ఈ యుద్ధములో మరికొన్ని పొరుగు రాజ్యాలు ఇరుక్కొనడం గూడా తప్పనిసరి అవుతుంది. అందువల్లనే పరిస్థితులు క్షుతిమించుతుండటాన్ని గుర్తెరిగి అరబ్ లీగ్ తక్షణ యుద్ధ విరమణకై ఈ దేశాలకు విజ్ఞప్తి చేసింది.

అరబులీగు మధ్య ప్రాచ్యంలోని అరబు రాజ్యాల పూర్తి ప్రాతినిధ్య సంస్థ. దీనిలోని రాజ్యాలు ఇరాక్, సౌదీ అరేబియా, సిరియా, లెబనాన్, జోర్డాన్, యెమెన్, లిబియా, ట్యునీషియా, కువైత్, అల్జీరియా, మొరాకో. అరబులీగు పోరాడుకుంటున్న అల్జీరియా-మొరాకోలు యుద్ధాన్ని విరమించి ఉభయ సైన్యాలను పూర్వం ఉన్న స్థావరాలకు ఉపసంహరించుకోవాలని కోరడమే కాక ఈదేశాల మధ్య ఉత్పన్నమైన వివాద పరిష్కారానికై ఆర్గురు సభ్యులుగల ఒక మధ్యవర్తిత్వ సంఘాన్ని గూడా ఏర్పాటు చేయడం ముదావహమైన విషయం.

మొరాకో అల్జీరియాల మధ్య పోరాటం విరమింపబడక తీవ్రరూపము దాల్చే పక్షంలో అల్జీరియాకు సహాయంగా తమ సైన్యాలను పంపవలసి రాగలదని ఐక్యఅరబురిపబ్లిక్ అధ్యక్షులు ప్రెసిడెంట్ నాసర్ చేసిన హెచ్చరిక గూడా గమనించదగి ఉన్నది. అల్జీరియా ప్రజలు తీవ్ర కష్టనష్టాలకు గురియై అంతఃకలహాలను అధిగమించి ఈ మధ్యనే స్వాతంత్ర్యాన్ని సాధించుకొని స్వేచ్ఛా వాయువుల పీలుస్తున్నారు. అభివృద్ధి కృషిలో నిమగ్నమైఉన్న అల్జీరియన్‌లు తొలిదశలోనే మొరాకోతో పోరాటానికి దిగవలసి రావడం వలన వారి ఆర్థిక స్థితి మరింతగా చితికిపోయి యెక్కువ యిబ్బందులకు గురికావలసి వస్తుంది. అందువల్లనే అల్జీరియాపై మొరాకో సర్వ దురాక్రమణ వంటిదని ఐక్య అరబు రిపబ్లిక్ వర్ణించడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదనే చెప్పాలి.

సరిహద్దు వివాదాలను ఇతర సమస్యలను ఏదేశాలైనా శాంతియుతంగా పరిష్కారము చేసుకోవాలి. యుద్ధచర్యలకు దిగడము వలన రెండు పక్షాలవారు తీవ్రమైన వినాశాన్ని నష్టాన్ని తట్టుకొనవలసి వస్తుంది. యిది అందరూఎరిగినదైనా ఉద్రేకాలు రోషావేశాల పెంచుకొనడంలో ఈ ప్రాథమిక సత్యాన్ని మరచిపోవడం జరుగుతున్నది.

అరబురాజ్యాల మధ్య శాంతి సఖ్యతలు వాని స్వీయ ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే కాక మధ్యప్రాచ్యంలో శాంతి భద్రతల పరిపోషణకు అవసరం. మొరాకోరాజు హసన్, అల్జీరియా అధ్యక్షులు బెన్ బెల్లాలు సమావేశమై తమ దేశాల మధ్య ఉత్పన్నమైన ఈ వివాదాన్ని స్వయంగా పరిష్కరించుకొనవచ్చును. ఈ ఇద్దరు నాయకుల సమావేశపరచుటకు ఇథోపియా రాజు హైలీసెలాసీ పూనుకోవాలని గూడా పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం మొరాకో పర్యటనలో ఉన్న హైలీసెలాసీ ఇట్టిఅవకాశాన్ని వినియోగించుకొని అల్జీరియా-మొరాకోల మధ్య శాంతిసాధనకు కృషిచేస్తే బాగుంటుంది.

## జనాభా పెరుగుదల సమస్యకు పరిష్కారం

### త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధిని సాధించాలని శ్రీ సి. సుబ్రహ్మణ్యం

గౌహతి, అక్టో 21

పెరుగుతున్న జనాభా వల్ల పెరిగే సమస్యల ఎదుర్కొనడానికి నిదేశీ దురాక్రమణ నుండి రక్షణకు దేశ పారిశ్రామికీకరణ అవసరమని కేంద్ర ఉక్కు-భారీ పరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం ఇక్కడ తెలిపారు.

అస్సాం పారిశ్రామికాభివృద్ధి సమితి మూడవ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యము చైనాదురాక్రమణవల్ల మనం వాస్తవ పరిస్థితుల తెలుసుకొన గల్గినామని రక్షణ శక్తిని పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించుకొనవలసిన అవసరాన్ని గ్రహించామని ఆర్థిక ప్రాతిపదికపైనే దేశ బలం ఆధారపడి ఉంటుందని వివరించారు.

ఆర్థికంగా మన దేశము అభివృద్ధి చెందిన దేశం కాదా, ఇంకా మనము వెనుకబడి ఉన్నాం. దీనితోపాటు మన జనాభా గూడా తీవ్రగతిన పెరుగుతున్నది.

పారిశ్రామికాభివృద్ధి ఉత్పత్తిని పెంచించడం ద్వారానే మన జాతి ముందుకుపోగలదు అని సుబ్రహ్మణ్యం తెలిపారు.

## చతుర్థ భారతీయ సహకార కాంగ్రెస్

ప్రధాన మంత్రిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టో 21

రాగల నవంబరు నెల 29 నుంచి డిశంబరు 1వ తేదీవరకు న్యూఢిల్లీలో విజ్ఞాన భవనంలో జరిగే చతుర్థ భారతీయ సహకార విషయాల కాంగ్రెస్ సభకు ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం జరుపుతారు. శ్రీ వి.టి. కృష్ణమాచారి దీనికి అధ్యక్షత వహిస్తారు.

దేశములో వివిధ ప్రాంతాలలోని సహకారసంస్థల ప్రతినిధులను, కేంద్ర ప్రభుత్వంలోను, రాష్ట్ర ప్రభుత్వాలలోనూ సహకారశాఖల అధికారులను ఒకచోట సమావేశపరిచి సహకార విభాగంలో వేర్వేరు సమస్యలను గురించి వారు చర్చించుకోడానికి భవిష్యత్ విధానాలనూ, కార్యక్రమాలనూ రూపొందించుకొనేందుకూ వీలు కలిగించే ఉద్దేశంతో జాతీయసహకార సంఘము అప్పుడప్పుడు యిటువంటి సహకార కాంగ్రెస్‌లను యేర్పాటు చేస్తుంది.

1958లో ఢిల్లీలో కిందటిమారు ఈ సమావేశం జరిగినప్పటినుంచి ఈ ఒదేళ్ళలోనూ భారతదేశములో సహకారోద్యమంలో సాధించిన ప్రగతికి సంబంధించిన నివేదికను ఈ కాంగ్రెసులో చర్చిస్తారు. దీనిలో చర్చించే విషయాలలో యిది ప్రధానమైనది.

## మహబూబ్ నగరులోని మోనప్ప దేవాలయం

మహబూబ్‌నగర్, అక్టో 21

మహబూబ్‌నగరంలో సనాతనము నుండి మోనప్పస్వాములవారి ఆలయం అతి ముఖ్యమైన పట్టణ మధ్యలో ఒక గుట్టపైన ఉన్నది. ఈ దేవాలయానికి సంబంధించిన చుట్టు భూములు పెద్ద పెద్ద వ్యాపారస్తులు, భూస్వాములు, పి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్లు అక్రమంగా వశపరుచుకుంటున్నారు. దేవాలయ కమిటి సభ్యులు ఎంతమొరపెట్టుకొన్న అధికారులు పట్టించుకోవటము లేదు. మోనప్పదేవాలయ కమిటివారిచే ఒక గ్రంథాలయము మరియు ధర్మసత్రం నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. వారి ప్రయత్నాలకు కొందరడ్డుపడుతున్నారు. ప్రభుత్వము ముఖ్యంగా దేవాదాయశాఖ ఈ అంశాన్ని గమనించవలెను.

## ఆజాద్ కాశ్మీర్‌పై దాడిని జరిపిన సహించం

పాకిస్తాన్ కాశ్మీర్ వ్యవహారాల మంత్రి ప్రలాపాలు

రావల్పిండి, అక్టో 21

యుద్ధవిరమణ రేఖ వెంట యథాస్థితిని పరిపోషించడానికై ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇవ్వగలమని పాకిస్తాన్ ప్రభుత్వము హామీ ఇచ్చిందని భారత దేశం ఆజాద్ కాశ్మీర్‌పై దురాక్రమణ జరిపిన పాకిస్తాన్ ఎదురు దెబ్బ తీయగలదని కాశ్మీర్ వ్యవహారాల పాక్ మంత్రి హబీబుల్లా ఖాన్ తెలిపారు.

భారత దేశం సైనిక బలాన్ని లేక ఆయుధ సంపత్తి నిమూచి పాకిస్తాన్ భయపడబోదనిగూడా ఈతనన్నాడు.

# "భారతదేశం సర్వవిధాలా సంసిద్ధం కావాలి"

### సాయుధ బలాలకు ప్రధాన మంత్రి రేడియో సందేశం

న్యూఢిల్లీ, అక్టో 21

"యుద్ధరంగంలో పోరాటం ప్రస్తుతానికి అంటే తాత్కాలికంగా నిల్చిపోయినా, సరిహద్దు అవతల చైనా తన సేనలను భారీఎత్తున సమీకరిస్తూ యుద్ధ సన్నాహాలు చేస్తున్నదని మీకు తెలుసు. అందువల్ల మనము కూడా సర్వవిధాలా సంసిద్ధులం కావడం అవసరం. ఈ తరుణములో మన ఆయుధ శక్తిని పెంపొందించడం మన విధ్యుక్త ధర్మం. ఆ ధర్మాన్ని నిర్వహిస్తున్నాము" అని ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, నిన్న సాయంత్రం సాయుధ బలాలనుద్దేశించి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుంచి చేసిన ప్రసంగములో ఉద్ఘాటించారు.

"మన జవానులు ఎట్టి వడుదుడుకులైనా తట్టుకుని, తమకర్తవ్యాన్ని ప్రశంసనీయంగా, కడు సమర్థతతో నిర్వహించగలరు. దేశం యావత్తూ వారికి అండగానిల్చి వారికి అవసరమైన యుద్ధపరికరాలను సమకూర్చాలి" అని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

సాయుధ బలాలనుద్దేశించి ప్రధాన మంత్రి చేసిన రేడియో ప్రసంగము స్వేచ్ఛానువాదం యీ క్రింద పొందుపరచడమైనది:- "క్రిందటేడు యి దేరోజున చైనాముందుగా నేఫాలోనూ, తర్వాత లడఖులోనూ దాడి చేసింది. మనకు కొన్ని పరాజయాలు సంభవించడం, కొంతప్రాంతాన్ని కోల్పోవడం జరిగాయి. కాని యీ ఎరుడుదిగుళ్ళు యుద్ధములో సర్వసామాన్యమైనవి, సహజమైనవనీ మీకు తెలుసు. అత్యున్నత ప్రదేశాలలో గడ్డు చలిలో అనేక వ్యయప్రయాసలకోర్చి విధ్యుక్తధర్మాన్ని నిర్వహిస్తున్న మిమ్ములను మేము తరుచుగా తల్చుకుంటూ వుంటామని మీకు చెపుతున్నాను.

"కిందటి సంవత్సరము మనపై చైనా జరిపిన దాడి మనకు ఆశ్చర్యాన్ని కలిగించింది. చైనామనతో స్నేహముగా వున్నట్లు నమ్మించి, స్నేహవాత్సల్యాలనే కాంక్షిస్తున్నట్లు చెపుతూ, మనకు నమ్మకద్రోహంచేసి పెద్ద సైన్యంతో మనమీద దాడిచేయడము విపరీతం. అంతటి భారీ దండయాత్ర ఆకస్మికంగా జరగడానికి వీల్లేనందున, చైనా ఎంతోకాలం నుంచీ అందుకు సన్నాహాలు చేసినదన్న విషయము స్పష్టంగా తెలుస్తూనేవుంది. సన్నాహాలన్నీ పూర్తయిన తర్వాత, ఈ దాడి జరిపి మన సరిహద్దులను అతిక్రమించారు.

"లడఖులో మన ప్రాంతములోకి క్రమక్రమంగా చైనా సైన్యాలు చొచ్చుకువచ్చాయి. దానిని అరికట్టడానికి అక్కడ మనం స్థావరాలు నెలకొల్పాము. కాని అక్టోబరు 20 వ తేదీన నేఫాపై చైనా జరిపిన దండయాత్ర, అంతక్రితం 5వారాలక్రిందట చైనా సేనలు చొచ్చుకురావడం వింతగానే వున్నాయి. దీర్ఘకాలిక సన్నాహాలతో, పెద్ద ఎత్తున సైన్యాలను, ఆయుధాలనూ సమీకరించుకుని చైనా యీ దాడి ప్రారంభించింది. చైనా జరిపిన ఈ దురాక్రమణ ముఖ్యముగా రెండు, ఒకవిధంగా సకల ప్రపంచానికి పాఠంనేర్పింది. ఎందుకంటే చైనా అసలు ఉద్దేశ్యాలను అప్పుడే మనము తెలుసుకోగలిగాం. చైనాపట్ల అంతకు పూర్వమే కొన్ని అనుమానాలువున్నా అంతర్జాతీయ న్యాయసూత్రాలన్నింటినీ ఉల్లంఘించి, ఉత్తపుణ్యానికి యింతటి పచ్చి దురాక్రమణకు పాల్పడుతుందని మనంఎన్నడూ ఊహించలేదు.

### కొన్ని ప్రయోజనాలు

ఈ భారీ దండయాత్రకు కొద్ది కాలం ముందు, ఉభయ దేశాల మధ్యగల భేదాభిప్రాయాలను సరస్వర సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోడానికి మార్గాన్వేషణ విషయమై చైనాకు-మనకు సంభాషణలు జరిగాయి. వాటిని కూడ ఖాతరుచేయకుండా చైనా ఈభారీ దురాక్రమణకు పాల్పడింది. ఇందువల్ల మనకు కొంత నష్టం కలిగినమాట నిజమే. నా అభిప్రాయంలో యిది మనకు కొన్నిలాభాలను కూడా సమకూర్చింది. చైనాను గురించి, యితర విషయాలను గురించి మనకు కనువిప్పు అయి యదార్థాన్ని గుర్తించగలిగాం. మన జవానులు మన సరిహద్దులలో అనేక యిబ్బందులకు గురికావల్సి వచ్చింది. అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలమందిని ఖైదీలుగా తీసుకువెళ్ళారు. పోరాటంఆగిన చోట్ల మాత్రం, ముఖ్యంగా లడఖులో చైనా దురాక్రమణ దారులను మన జవానులు అసమాన ధైర్యసాహసాలతో ఎదుర్కొని, కొంత విజయాన్ని కూడా సాధించారు. ఆకస్మికంగా దాడి జరపడంవల్లా, తమ సంఖ్యాబలంవల్లా, చైనాకు కొన్ని మంచి అవకాశాలు లభించాయి,

ఈ దండయాత్ర దృష్ట్యా మన కర్తవ్యం ఏమిటి? బలప్రయోగానికి లొంగిపోయి, చైనా మన దేశాన్ని ఆక్రమించుకోడానికి మనం ఎన్నడూ అనుమతించం. పోరాటం ఎంతకాలం కొనసాగవలసివచ్చినా, ఎన్ని యిబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినా, దురాక్రమణకు తలొగ్గడం ఎన్నడూ జరగదు. అందువల్లనే కిందటి సంవత్సరం చైనా దాడి తర్వాత నేను చేసిన రేడియో ప్రసంగంలో "సునం కొన్నేళ్ళు పోరాడవల్సి రావచ్చు" అని చెప్పాను.

### తాత్కాలిక నిలుపుదల

"ప్రస్తుతానికి పోరాటం తాత్కాలికంగా నిల్చిపోయినా, సరిహద్దు అవతల చైనా భారీ ఎత్తున సైన్యాలను సమీకరిస్తూ యుద్ధసన్నాహాలు చేస్తున్నదని మీ కందరికీ తెలుసు. అందువల్ల మనం కూడా సర్వసంసిద్ధులం కావడం అవసరం. ఆపత్ సమయంలో ధైర్యాన్నీ, భావనాశక్తినీ కోల్పోయే దేశం తన స్వాతంత్ర్యాన్ని దీర్ఘకాలం రక్షించుకోజాలదు. అష్టకష్టాలుపడి మనము స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకున్నాము. దురాక్రమణకు తలవొగ్గి స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకోడం ఎన్నడూ జరగదు.

అందువల్ల మన ఆయుధ శక్తిని పెంపొందించుకోడం మన ధర్మం. ఆ ధర్మాన్ని మనం నిర్వహిస్తున్నాము. మన విమాన బలాన్నికూడా పటిష్టం చేసుకోవల్సివున్నది. అందుకవసరమైన కృషి జరుగుతూన్నది. మన సన్నాహాలువిధిగా కొనసాగుతాయి. అన్నిటికంటె అతిముఖ్యమైన విషయం ఏమిటంటే మన సైన్యంలోని ఉన్నతాధికారులూ, యితర సిబ్బందిలో ధైర్యసాహసాలు, నైపుణ్యం హెచ్చుగా వుండాలి. ధైర్యాన్ని కోల్పోతే, ఎంతటి శక్తిమంతమైన ఆయుధాలు కూడా మనల్ని రక్షించలేవు. అయితే మన సాయుధ బలాలపట్ల నాకు పరిపూర్ణమైన విశ్వాసం వుంది.

### జవానులకు అండగా జాతి

"మన జవానులు ధైర్యసాహసాలు కలవారు. సుశిక్షితులు. గట్టిగా పోరాడగలరు. ఎట్టిపరిస్థితినైనా తట్టుకుని నిలబడగలరు. దేశం యావత్తూ వారిపట్ల, వారి కుటుంబాలపట్ల శ్రద్ధ కలిగి వుండాలి. అది మన ధర్మము దానిని కూడా నిర్వహిస్తున్నాము. వారి కుటుంబాలు, వారి భార్యా పిల్లలూ దేశ రక్షకులు. అట్టి వారిని ప్రేమాదరాలతో చూడడం జాతి కర్తవ్యము.

కిందటి సంవత్సరపు సంఘటనలనూ, మన పరాజయాలనూ యీ నాడు మనం జ్ఞాపకం చేసుకుందాము. మీకు నా శుభాకాంక్షలూ. ఆశీస్సులూ తెలుపుతూ, మన దేశంపై ఎవరు దండయాత్ర జరిపినా, మన సర్వశక్తులతో వారిని ప్రతిఘటించి, మాతృదేశాన్ని సంరక్షించుకుంటామని హామీ యిస్తున్నాను. శత్రువును తిప్పికొట్టడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం.

"మీరందరూ, యావత్తు సైన్యం, వైమానికులూ, రక్షణ ఉత్పత్తుల ఫ్యాక్టరీలలో పనిచేసే వారూ, ఈ మహత్తర బాధ్యతను నిర్వహించడంలో ప్రముఖపాత్ర వహించాలి. ఈ నాటి యుద్ధాలు సరిహద్దులకే పరిమితమై వుండవు. జాతియావత్తూ, ఆయుధాలనూ, యితర వస్తువులనూ, ఉత్పత్తిచేసి అన్నివిధాలా మన సాయుధబలాలకు అండగా నిలబడాలి. మా కర్తవ్యాన్ని మేము నిర్వహిస్తాం. యోధులైన మన సైనికులు ఎంతటి బలమైన శత్రువుకైనా లొంగిపోవడం జరగదని మా దృఢనిశ్చయం, అగ్రస్థావరాలలో మీమీ నిర్ణీత స్థలాలలో చలిచకుండా నిలబడి మంచు పర్వతప్రాంతంలో గడ్డు చలిని సైతం సునాయాసంగా భరిస్తూ, మీరు మీ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించడము మాకు అసమాన ధైర్యసాహసాలను చేకూరుస్తున్నది.

ఈనాడు మీకు చెప్పగలిగింది యిదే. ఈ రోజుకు ప్రత్యేక ప్రాముఖ్యము వుంది. క్రిందటి సంవత్సరం ఇదేరోజున చైనా మనపై దండయాత్ర జరిపింది. మన శక్తినీ, సమైక్యతనూ, పెంపొందించుకుని, యితోధిక శక్తిసామర్థ్యాలతో దేశ రక్షణ కృషి నిర్వహణకు పునరంకితులం కావడానికి ఈ రోజుకు మనం ప్రత్యేక ప్రాముఖ్యం యిస్తున్నాము. మరొకసారి నా శుభాకాంక్షలూ, ఆశీస్సులూ తెలియచేస్తున్నాను."

## బర్మాలో సిగరెట్ కంపెనీల జాతీయీకరణ

రంగూన్, అక్టో 21

తమదేశంలోని అన్ని సిగరెట్ తయారుచేయుసంస్థల బర్మా రెవల్యూషనరీ ప్రభుత్వం జాతీయం చేసింది.

బర్మా ప్రభుత్వపు ఈ చర్యవల్ల ఆరు సిగరెట్ ఉత్పత్తి సంస్థలు ప్రభుత్వం చేతుల్లోకి వచ్చాయి. పన్నులు రుణాల రూపంలో ఈ సంస్థలు ప్రభుత్వానికి బాకీపడి ఉన్నాయట.

బర్మాకు సిగరెట్లు దిగుమతి ఈవరకే నిషేధింపబడినది.

## కాకినాడలో జాతీయ సమైక్యతా దినం

కాకినాడ, అక్టో 21

నిన్న జాతీయసమైక్యతా దినాన్ని వివిధ స్థానిక సంస్థలు ప్రజాసంస్థలుకళాశాలలు పాఠశాలలు జర్పుకున్నాయి.

ఎన్ సి.సి.-ఎ సి సి. కేడెట్లు హోంగార్డులు లట్టణ ప్రధాన వీధులలో పరేడ్ చేశారు. తర్వాత ఒక బహిరంగ సభ జరిగింది.

## పశ్చిమ బెంగాల్‌లో ఆహార పరిస్థితి మెరుగుదల

కోయంబత్తూరు, అక్టో 21

గత కొద్ది రోజులుగా పశ్చిమ బెంగాల్‌లో ఆహార పరిస్థితి చాలావరకు మెరుగైనదని వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ రాంసుభాగ్ సింగ్ నిన్న ఇక్కడ విలేఖరులకు చెప్పారు. ఏడువేలటన్నుల బియ్యం నిల్వలు ఇదివరకే కలకత్తాకు సంపించబడ్డాయనీ, రాష్ట్ర ప్రభుత్వం పితైనంత సమర్థవంతంగా పరిస్థితిని ఎదుర్కోవడానికి కృషిచేస్తున్నదనీ ఆయన తెలిపారు.

తూర్పుభారతంలో త్వరలో కోతకు సిద్ధంగాఉన్న కొతపంటవల్ల ఆ ప్రాంతంలో కొంతమేరకు పరిస్థితి కుదుటపడగలదని ఆయన అన్నారు.

# నూతన విద్యా శిక్షణ

### ఆర్ట్సుకూ, సైన్సుకూ సమన్వయం

బ్రిటన్‌లో యీ నాడు 60-70 సాంకేతిక కళాశాలలూ,ఉన్నత సాంకేతిక విద్యాశిక్షణఇచ్చే 10 కళాశాలలూ దాదాపు విశ్వవిద్యాలయాల వలెనే పనిచేస్తున్నవి.

ఉన్నత విద్యా శిక్షణలో గమనించవలసిన విశేషము. మామూలు పద్ధతులను అధిగమించడము ఆర్ట్సుకూ, సైన్సులకుగల వ్యత్యాసమును నివారించేకృషి ఫలితంగా డిగ్రీలూ, డిప్లమాలూ ఇచ్చే కొత్త కళాశాలలను ఏర్పాటు చేయటం జరిగినది.

బాటర్‌సే కళాశాల విశ్వవిద్యాలయంతో నిమిత్తం వేకుండా ఏర్పడిన కళాశాలల్లో ఒకటి లండన్‌లోని బాటరుసే కాలేజ్ అఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఆర్ట్సునూ, సైన్సునూ కలిపి నేర్పడం ఈ కళాశాలయొక్క లక్ష్యము.

కాలమంతా వినియోగించి సైన్సు, ఇంజనీరింగ్ నేర్చుకునే విద్యార్థులకు హుమానిటిస్, సోషల్ స్టడీస్ నేర్పే శిక్షణను రూపొందించడంలో చాలా సంవత్సరాల అనుభవం పొందిన లిబరల్ స్టడీస్ శాఖ రూపొందినది. ఈకళాశాలలో విద్యాబోధన ప్రణాళికను.

ఈకృషి ఉద్దేశమును ఆశాఖ ప్రథానాధిపతి శ్రీ జె.పి. ప్రెయిడ్ ఇట్లా వివరించినారు.

"సంప్రదాయ పద్ధతులలో సైన్సు విద్యార్థులూ, ఆర్ట్సు విద్యార్థులూ ఆ సంవత్సరానికి ఆ సంవత్సరం యింకా యింకా దూరం అవుతారు ఒకరికొకరు. ఫలితంగా ఒకరి, వైఖరి మరొకరు తెలుసుకొనడంగానీ, ఒకరు సాధించిన ఘనకార్యములను మరొకరు అవగాహన చేసుకొనడంకానీ దాదాపు అసాధ్యమవుతున్నది. ఆ కారణంగానే ఆధునిక సమస్యలలో చాలావాటినిపరిశీలించే సందర్భంలో విభిన్న దృక్పథములుగలవారిమధ్యా అనవసర సంఘర్షణలు వస్తున్నయ్.

"ఈ విధంగా వేరుచేయడం చాలా అవాస్తవికము ఆర్ట్సు, సైన్సు అనేవి విభిన్న సంస్కృతులుకావు-ఒకేసంస్కృతియొక్క బహుముఖములు-విశేషించి ఈ యుగంలో పరస్పరాశ్రయమైనవి ఈ ప్రాతిపదికపై సుమారుగా రెండు విభాగాలకూ సమాన ప్రాముఖ్యం ఇచ్చే విద్యా శిక్షణను రూపొందించినాము.

"ఆన్సర్ డిగ్రీకి కావలసిన శిక్షణ లభించాలి ఈ తరగతులలో. క్లుప్తంగా చెప్పవలెనంటే పరిసరములనూ వాటి పట్ల మానవుని భావములనూ అవగాహన చేసుకొనడానికి ఉపయోగపడుతుంది ఈ శిక్షణ."

ద్వివిధ శిక్షణ: ప్రధాన శిక్షణ పూర్తిగా మూడు సంవత్సరాలు, నాల్గుసంవత్సరాల భాషా శిక్షణలో ఆసక్తిగలవారు ఫ్రెంచ్, జర్మన్,రష్యన్ నాగరికతలలో ఏదో ఒకదానిని పరిశీలించవచ్చు. ఒక సంవత్సరము విదేశాలలో గడిపి రావచ్చు. ఈరెండు రకముల శిక్షణ ఫలితముగానూ కాలేజీ డిప్లొమా లభించుతుంది. విశ్వవిద్యాలయము ఇచ్చే డిగ్రీతోసమానము.

సైన్సులనూ, హుమానిటిస్‌నూ సమన్వయము చేయడానికి ప్రతి దశలోనూ ప్రాముఖ్యము ఇస్తారు.బోధన పద్ధతులు అందుకు దోహద పడుతుంది. టుటోరియల్ గ్రూప్‌లో చర్చలలో ఉపాధ్యాయులూపాల్గొంటారు.వ్యాస రచనవంటి విషయాలలో విడివిడిగా విద్యార్థులకు సహాయపడుతారు ఉపాధ్యాయులు.

మానవ విజ్ఞాన పూర్వచరిత్రను తెలియజేసే శిక్షణ మొదటి సంవత్సరము. ఆదిమమానవుని ఆలోచనలతీరు. భావపరిణామం, రామన్‌గ్రీల్ తత్వవేత్తల సిద్ధాంతములవంటి నాటిని పరిచయము చేస్తారు.

ఇట్టిదే మరొశిక్షణలో సైన్సూ, సాంకేతిక విద్యల పరిచామము, సైన్సులకూ ఆర్ట్సుకూగల సంబంధమునూ పరిచయము చేస్తారు.

సమన్వయము చేసే అంశాలు:- మొదటి రెండు సంవత్సరాలలో భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణితం నే

## హైదరాబాద్-ఎ

బుధవారం అక్టోబరు 23

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 అం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00తె-వా, 7-15 వి. జయమణి, 7-45 గజానన్ రావు జోషి: వయొలిన్ 8-00 అం-వా, 8-15 దేశభక్తిగీతాలు, 8-30పాఠశాల సాంఘికదేవి,9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కేలే), 1-00 మహిళాసమాజం, 1-30 లాల్ గిరిజీ: తబ్లా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైద్రాబాద్ వివలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాదు వివలె 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 కన్నడ ప్రోతలకు, 7-00 తె-వా, 7-15 భారతీయభాషా పరిషత్ హిందీ కార్యక్రమము, 7-30 హైదరాబాద్ వివలె 8-00 నాటిక (విజయవాడ నుండి కేలే) 8-30 ఢిల్లీ నుండికేలే, 8-40రాష్ట్రపతి సందేశము (ఉర్దూ),8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి కేలే9-45నాటిక(ఉర్దూ),10-15 షరాఫత్ హుస్సేన్: సుబద్ధసంగీత్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్-బి

## కడప

252.1 మీ (1190 కిలోసై)

## విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎవలె, 7-45 ప్రసారసమాప్తి: ప్రసారము 1 (తరువాయి).

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదుఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ(7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎవలె, 2-00 వి. జయమణి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎవలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వయొలిన్,వీణ మారెళ్ళ కేశవరావు వి.ఎస్. అనంతరావు, 8-00 హైదరాబాదు ఎవలె, 8-40 రాష్ట్రపతిసందేశము (తెలుగు) 8-55 హైదరాబాదు ఎవలె, 9-15 ఆంగ్లంలో, 9-25 విరామసంగీతము, 9-30 హైదరాబాదు ఎవలె, 9-45 సంగీతామృతం ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, 10-30. హైద్రాబాదు ఎవలె, 10-35 ప్రసార సమాప్తి.

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా 6-45 భక్తిరంజని: (హైద్రాబాద్ నుండి కేలే) ,6-55 సూక్తిముక్తావళి, 7-00తె-వా, 7-15 చతురంగం, 7-30 వి.ఎల్. జానకిరామ్: వీణ, 8-00 అం-వా, 8-15 హైద్రాబాద్ వలె, 8-30 హైదాబాదు వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం,


## ప్లాట్ అండ్ బిల్డింగ్స్ అమ్మకమునకు కావలెను

గ్రామ్స్: "కంబల్" ఫోన్: 34738

గ్రేటర్ హైద్రాబాద్ పారిశ్రామిక ప్రాంతంలో ఫూల్ ఫినిషింగ్ ప్లాంట్ ఏర్పాటుకు తగినట్టి ప్రదేశం 2500 చ. గ. నుండి 5000 చ.గ. వరకుగల స్థలం లేక అదే విశాలంలో ఈమధ్య కట్టబడిన గోదాముతో చుట్టూ ఖాళీ జాగావుండి నల్లా, లైటు వసతి కలిగియుండవలెను. నిబంధనలు, షరతులతో దిగువ సంతకం చేసిన వారికి రిజిష్టర్డు పోస్టుద్వారా 31-10-63 లోపు దరఖాస్తులు అందజేయవలెను.

డిప్యూటీ రిజిస్ట్రార్ స్పెషల్ ఆఫీసర్
ది హైదరాబాద్ ఫూల్ ఇండస్ట్రియల్
సెంటల్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
బి-1-207, చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్


## అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతి

హైద్రాబాద్, అక్టో 21

అక్టోబరు 31వ తేదీన కీర్తిశేషులు సర్దార్ వల్లభాయిపటేలు వర్ధంతిజరుపబడుతుంది.

ఈ సందర్భంగా పాఠశాల బాలురకై సర్దార్ పటేల్ జీవిత విశేషాల గూర్చి ఒక వ్యాసరచన పోటీ పెట్టబడుతుంది.

సర్దార్ పటేల్ జయంతినాడు నగర కాంగ్రెస్ కమిటీచే ఒక బహిరంగ సభను జరిపించుటకు ఏర్పాట్లు గూడా చేయించబడుతున్నవి.

మెసర్ కల్పసూర్యనారాయణ ఉప్పాన్ గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42282)


హైదరాబాద్, అక్టోబరు 21
(క్వింటల్ ధరలు)

| (క్వింటల్ అంటే 100 కిలో/గాములు) | |
|---|---|
| పాలాకులుబియ్యం | 58-00 62-50 |
| గుజ్జులు | 60-00 65-00 |
| 19 నెంబర్లు | 55-00 59-00 |
| దొడ్డుబియ్యం | 54-00 55-50 |
| బసంగి | 55-00 58-00 |
| నానకరాములు | 58-00 61-00 |
| బంగారు తీగెలు | |
| గొట్టెబియ్యం 24 నెంబర్లు | 50-00 51-00 |
| ఎస్.కె.కె. బియ్యం | |
| కొత్తసాంబర్లు | 65-00 75-00 |
| పాతసాంబర్లు | 68-00 78-00 |
| కుసుమబియ్యం | 61-00 69-00 |
| పచ్చజొన్నలు | 30-00 33-00 |
| చట్టిజొన్నలు | 30-00 37-00 |
| తెల్లజొన్నలు | 40-00 47-00 |
| పసుపు | 140-00 155-00 |
| కందులుపెద్దవి | 65-00 69-00 |
| కందులుచిన్నవి | 54-00 60-00 |
| మినుములు | 58-00 61-00 |
| సెనగలు | 49-00 51-00 |
| పెసలు | 40-00 50 0 |
| ఉలవలు | 29-00 30-0 |
| బెల్లం | 90-100-00 |
| మిరపకాయలు | 180-00 265-00 |
| చింతపండు | 40-00 65-00 |
| వుల్లిగడ్డ | 25-00 34-00 |
| యెల్లిగడ్డ | 80-00 95-00 |
| తెల్లనువ్వులు | 80-00 100-00 |
| ఆముదాలు | 56-00 59-00 |
| ధనియాలు | 60-00 65-00 |
| కుసుమలు | 44-00 47-00 |
| ఇలాతిపల్కుపెద్దది | 90-00 113-00 |
| ఇలాతిపల్కు సం॥1కి | 55-00 78-00 |
| బన్సిగోధుమలు | 51-00 66-00 |
| శర్బతిగో | 51-00 57-00 |
| కందిపప్పు పెద్దది | 90-00 93-00 |
| కందిపప్పు చిన్నది | 85-00 89-00 |
| సెనగపప్పు | 56-00 62-00 |
| మినుపపప్పు | 81-00 83-00 |
| పెసరపప్పు | 60-00 68-25 |
| పల్కు-నూనె 10కిలో | 18-06 |
| కల్నిపిండి | 26-00 |
| పత్తిగింజలు | 34-0 35-00 |

(హైద్రాబాదు నుండి కేలే), 1-30 భారతదేశం - చైనా భూతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45 రణదుందుభి, 8-00 విషాద నాటకము నాటిక నచన: ముద్దుకృష్ణ సమర్పణ: పి. రామమోహనరావు, పాల్గొను వారు: పి: హెచ్ వాణి. ఎమ్. నాగరత్నమ్మ, పి. రామచంద్రకాశ్యప్ వి. రామన్న పంతులు నండూరి సబ్బారావు, 8-30 (ఢిల్లీనుండి కేలే), 8-40 రాష్ట్రపతి సందేశము (తెలుగు) హైద్రాదు నుం కేలే, 8-45 వాద్యబృందము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 మణిమాల, 9-30 ఢిల్లీనుండి కేలే, 9-45 లలిత సంగీతం: ఎ.సీత, ఎ. సత్యవతి, 10-00వి.ఎల్, జానకిరామ్: వీణ 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

# బాలభట శిక్షణ కమ్యూనిటీ సేవకు ప్రాతిపదిక

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్ ఉద్ఘాటన

[ప్ర. వి.]

హైదరాబాదు, అక్టోబరు 21

హైదరాబాదుకు 12 మైళ్ళ దూరమునవున్న ఘాలేపల్లి గ్రామములో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యమున నిన్నటి రోజున ముగిసిన పెట్రోలు లీడర్ల ట్రెయినింగ్ క్యాంపు సందర్భంలో యేర్పాటయిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్ ప్రసంగించుచు గ్రామీణ ప్రాంతాలలో వయోజనులకు గ్రామీణ స్వచ్ఛంద దళాలు యేర్పడినట్లే, బాల బాలికలకు స్కౌటింగ్ శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా సమితి, పరిషత్ అధికారులు యేర్పాటుచేసిన, కమ్యూనిటీ కార్యకలాపాలకు శక్తివంతమైన ప్రాతిపదికగా ఉండగలదని ఉద్ఘాటించారు. బాలభట శిక్షణ వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడ మేకాకుండా ఉత్తమమైన కమ్యూనిటీ నాయకత్వమునకు దోహదమవగలదని వక్కాణించారు. ఘాలేపల్లి గ్రామస్థులు సర్పంచ్ శ్రీ ఆగమయ్య నాయకత్వమున క్యాంపునకు చేసిన తోడ్పాటును మిక్కిలి అభినందించారు. మేడ్చల్ సమితి బాలభట ఉద్యమ వ్యాప్తికై చేస్తున్న కృషిని ప్రత్యేకముగా ప్రశంసించారు.

విద్యాశాఖ అఫీషియేటింగ్ డైరెక్టరు శ్రీ యల్. బుల్లయ్య సభకు అధ్యక్షత వహిస్తూ ఆంధ్రప్రదేశ్ స్కౌటింగులో దేశంలో ప్రముఖ స్థానాన్ని నందుకొనుట రాష్ట్ర ప్రజలకు గర్వకారణమనియు, ప్రతి పాఠశాలలో ఒక బాలభట జట్టు ఏర్పాటు చేయడం లక్ష్యమై ఉండాలని శ్రీ బుల్లయ్య ఉగ్గడించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్ ఉద్యమానికి చేయుచున్న సేవ రాష్ట్రంలో ఉద్యోగులందరికి మార్గదర్శకం కాగలదని హర్షధ్వనులమధ్య కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ సమైక్యతాదిన ప్రాముఖ్యాన్ని శ్రీ బుల్లయ్య ప్రస్తావించుచు చైనావే ఆక్రమిత భాగాలు తిరిగి తీసికొనుటకై ప్రతి భారతీయుడు ప్రతినబూనాలన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి మరియు జిల్లా స్కౌట్ కమీషనరైన శ్రీ జి. మనోహరరావు తమ స్వాగతోపన్యాసంలో జిల్లాలోని 140 సెకండరీ స్కూళ్ళలో 32 జిల్లా పరిషత్తు సెకండరీ స్కూళ్ళ విద్యార్థులు యీ క్యాంపులో శిక్షణ పొందారనియు, అక్టోబరు 12 న శ్రీ కర్నల్ మెహతాచే ప్రారంభింపబడిన యీ శిబిర ప్రారంభోత్సవ సభకు పరిషత్ చైర్మన్ శ్రీ భోజిరెడ్డి అధ్యక్షత వహించారనియు వివరించారు. క్యాంపు ఆఫీసర్ శ్రీ ఆర్. యం. మనోహర్ నివేదికలో, ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్ పేర ఒక "ఓపెన్ ట్రూప్" యేర్పాటుచేయడానికి నిర్ణయింపబడినదనియు, ప్రతి గ్రామములో ఒక స్కౌట్ ట్రూప్ యేర్పాటుచేయడమే "బాట్ స్టేషన్ అసోసియేషన్" ఆశయమని పేర్కొన్నారు. మేడ్చల్ సమితి అధ్యక్షులు శ్రీ యస్. వెంకట్రామారెడ్డి పనిపట్ల గౌరవము విద్యార్థులు అనుభవాత్మకముగ గ్రహించుటకు స్కౌట్ ఉద్యమము మిక్కిలి ప్రయోజనకారియని స్పష్టంచేశారు.

శ్రీ పాయ్ పెట్రోలు లీడర్లకు యోగ్యతాపత్ర ప్రదానం చేశారు. యాప్రాల్ బాపూజి పెట్రోలు ఓపెన్ ట్రూప్‌కు చెందిన శ్రీ రామానుజమునకు ఉత్తమ బహుమతిని శ్రీ కర్నల్ మెహతా అందచేశారు. చాథర్ ఘాట్ (నెం 1.) గైడ్ కమిషనర్ శ్రీమతి బుల్లయ్య క్యాంపర్లచే శ్రమదానము ద్వారా నిర్మింపబడిన ఒకటిన్నర ఫర్లాంగులనిడవి రోడ్డును ప్రారంభించారు. స్కౌటర్ల చే సాంస్కృతిక ప్రదర్శనం, శ్రీ నారాయణస్వామి, డాక్టర్ ముత్తుస్వాముల గాన సభను శ్రీ పాయ్ మెచ్చుకొన్నారు. స్కౌట్ కమిషనర్లు శ్రీ ఎస్. యం. యచ్. నక్వీ, శ్రీ సి. ఎన్. మాథూర్, శ్రీ మాసూద్ మీర్జాఖాన్, శ్రీ ఎ. సి. ఏకాంబరం, స్టేట్ గైడ్ కమీషనరీ శ్రీమతి రాంజీ, శ్రీమతి యం. యా. బెడ్ల్, కర్నల్ మెహత, శ్రీమతి మెహత, మేడ్చల్ తహశీల్దారు, బి. డి ఓ. సమితి ఉద్యోగులు సమావేశమునకు హాజరయ్యారు. పెట్రోలు లీడర్ల లెనుటలకు వెళ్ళి స్కౌటర్ల పనిని తిలకించారు. శ్రీ సి. ఆర్. హనుమంతరావు, శ్రీ బి. యి. యెన్. స్వామి, శ్రీ వి. ఐ. మల్లేశం, శ్రీ పి. స్వామి, శ్రీ జె. యం. పాల్ శ్రీ ఆర్. యం. మనోహర్‌కు శిక్షణలో సహకరించారు. జాతీయ సమైక్యతా ప్రతినను శ్రీ మనోహర్ క్యాంపర్లచే తొలుదొల్త స్వీకరింపచేశారు.

(రెడపసేజి తరువాయి)

టూరూ? ఈవ్యాసం ప్రసేనాటికిచేరిన వారిలో సగంమంది యువతులు పాఠశాలల్లో ఆర్ట్సు నేర్చుకొని యిప్పుడు సైన్సులు నేర్చుకొనేవారు ఎక్కువమంది ఈ శిక్షణలో చేరుతారని ఆశించినారు శ్రీ ఫ్రెయిన్ కానీ అందుకు విరుద్ధముగా జరిగినది. ఆర్ట్సు నేర్చుకొనేందుకు వచ్చే సైన్సు విద్యార్థులే ఎక్కువమంది. సైన్సు విద్యార్థుల ఈ ఉత్సాహం కొంచెంఆశ్చర్యం కలిగించినది శ్రీ ఫ్రెయిన్‌కు. రాబోయే కాలములో వారు ఏమి వృత్తులు చేస్తారో? శ్రీ ఫ్రెయిన్ ఇట్లు చెప్పినారు.

"విద్యాశిక్షణ పొందిన ఉపాధ్యాయులు చాలామంది కావాలి. భాషాపర్యంతలుగల ఉపాధ్యాయులుబాగాఉపయోగపడుతారు. సాంకేతిక వ్యవహారాలను నిర్వహించే స్థానిక సంస్థలూ, ప్రభుత్వ శాఖలకు ఇట్టి నిపుణులు బాగా ఉపయోగపడుతారు. ఈకొత్త శిక్షణలో ఇట్టి వారు చాలా మంది తయారవుతారనుకొంటున్నాము."

లన్కోంబ్ వైట్

## బ్రిటిషు క్రొత్త మంత్రి మండలి

లండన్, అక్టోబరు 21

బ్రిటిషు నూతన మంత్రి వర్గాన్ని ప్రధాని లార్డుహోం ప్రకటించాడు.

ఈ క్రొత్తమంత్రి వర్గములో విదేశాంగ కార్యదర్శి ఆర్. ఎ. బట్లరు కోశాధికారి రెజినాల్డు మాల్డింగ్ హోంసెక్రెటరీ హెన్రీబ్రూకు కామన్ వెల్తు మరియు వలస వ్యవహారాల కార్యదర్శి డంకన్ శాన్స్ రక్షణ మంత్రి పీటరు థార్నీక్రాఫ్టు కార్మిక మంత్రి జోసెఫ్ గార్డైరు లార్డుప్రివీసీల్ సెల్విన్ లాయడ్ రవాణామంత్రి ఎర్నెస్టు మారేప్లెస్ వ్యవసాయమంత్రి క్రిస్టోఫరుసోమ్స్.

## ఇండియాలో కొత్త సీనియర్ బ్రిటిష్ ట్రేడ్ కమీషనరు

శ్రీ బెయిలీ స్థానంలో శ్రీ మిడ్ల్గే నియామకం

న్యూఢిల్లీ, అక్టో 21

హేగ్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయంలో కౌన్సిలర్‌గాలోగడ పనిచేసిన శ్రీ ఇ. వి. మిడ్ల్గే ఇండియాలో సీనియర్ బ్రిటిష్ ట్రేడ్ కమీషనరుగానూ, బ్రిటిష్ హైకమీషనరుకు ఆర్థిక సలహాదారుగానూ నియమితులైనారు.

శ్రీ హెచ్. బెయిలీకి బదులు ఢిల్లీలోని బ్రిటిష్ హైకమీషనరు కార్యాలయములో డిసెంబరులో సీనియర్ బ్రిటిష్ ట్రేడ్ కమీషనరు పదవిలో డిసెంబరులో చేరుతారు. శ్రీ మిడ్ల్గే నవంబరులో శ్రీ బెయిలీ లండన్‌కు వెళ్ళి బ్రిటిష్ వాణిజ్య మండలి ఉద్యోగంలో చేరుతారు.

## ప్రతిపక్షాల బాధ్యతలు

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి అభిప్రాయాలు

ఎర్నాకులం, అక్టోబరు 21

కేరళ రాష్ట్రములో ఎన్నికలందు కమ్యూనిస్టులు ఎప్పుడు అధికసంఖ్యలో గెలచినవారు అధికారములోకి వస్తారని భయపడవలసిన అవసరములేదని కేంద్ర ప్రభుత్వము తన స్వీయప్రయోజనాల దృష్ట్యా వారిని అధికారములోనికి రానివ్వరని కేరళ స్వతంత్ర పార్టీతో కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ శ్రీసి. రాజగోపాలాచారి అభిప్రాయపడినారు.

ప్రతిపక్షాల బాధ్యతలగూర్చి వివరిస్తూ శ్రీ రాజగోపాలాచారి అవిద్వివిధమైనవన్నారు. ప్రజలు అధికారములో ఉన్నపార్టీని ఎప్పుడు బలపరచకపోతే అప్పుడు అధికారాన్ని చేబట్టే స్థితిలో ప్రతిపక్షాలు ఉండాలన్నారు. రెండవది సమంజసమైన విమర్శల ద్వారా అధికారములో ఉన్నపార్టికి ప్రతిపక్షాలు తోడ్పడాలి.

## రైతుల సహాయానికి రసాయనశాస్త్రం

సోవియట్ శాస్త్రజ్ఞులు ప్రభుత్వ శాఖల సభ్యుల సహకారంతోనూ, సమిష్టి వ్యవసాయ శాఖల సభ్యుల సహకారంతోనూ పంట తెగుళ్లను నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ తెగుళ్లను నాశనం చేసే అనేక రసాయనికి, జీవశాస్త్రైక సాంకేతిక విధానాలను ప్రయోగిస్తున్నారు. పంటలను ఎడతెగకుండా పాడుచేసే యీ తెగుళ్ల బెడదను తొలగించేందుకని శాస్త్రజ్ఞుల బృందాలని దేశంలోని వివిధప్రాంతాలకు పంపుతున్నారు.

క్రిందటి వేసవిలో క్రాస్నీన్నీప్రాంతం (జకస్‌స్తాన్) నుండి ఆందోళన కలిగించే వార్త వచ్చింది. పొలాల్లో గోధుమ వన్నె గొంగళిపురుగు (కంటికి అగుపించనంతటి బూడిదరంగు పురుగు) గోచరించింది. ఈ పురుగు గోధుమ పొలాలకుపట్టి గుడ్లు పెట్టడమూ, గోధుమ మొక్కలు వెన్నువేయడమూ ఒకేకాలంలో సంభవించాయి. ఈగుడ్లనుండి గొంగళి పురుగులు వృద్ధిచెంది పగలునేలలో దాక్కొని రాత్రిళ్లు కాడపైకెక్కి గింజలను పూర్తిగా తినివేయడం జరుగుతోంది. వెన్ను వెన్ను పాళంగానే వుంటోంది కాని గింజలు మాత్రం అదృశ్యమైపోతున్నాయి.

ఈ చెడువార్త చేరగానే విపరసాయనాలతో ప్రవీణులైన జీవశాస్త్రజ్ఞులతోనూ, ఇతర శాస్త్రజ్ఞులతోనూ కూడిన ఒక బృందం విమానంలో పైప్రాంతానికి వెళ్ళింది. ముందు యీ తెగులు ఎటువంటిదో తెలుసుకొని తర్వాత దానిని నిర్మూలించేందుకై ఒక పథకాన్ని వేసుకున్నారు, శాస్త్రజ్ఞులు. ఈ పురుగులను చంపే విషయంలో వ్యవసాయ సాంకేతిక పద్ధతులతో రసాయన శాస్త్రజ్ఞులు సిఫారసుచేసిన పద్ధతులను జోడించారు విమానాలు నిపుణులు గుర్తుపెట్టిన మార్గాలపైనే ఎగిరి పురుగులను హతమార్చే విషధూళిని యీ తెగుళ్ళపైవదులుతూ అపారమైన ప్రాంతాన్ని చుట్టివచ్చాయి. ఆ దెబ్బతో గొంగళి పురుగులన్నీ నాశనమైపోయాయి. ఐనా అవి కొన్నిచోట్ల రాసులుగా వుండిపోయాయి. అవి మళ్ళీ కొత్తగా తలయెత్తేలోపుగా త్వరగా పంట కొచ్చే పైరులనునాటాలనీ, ఆకురాలు కాలంలో సాధ్యమైనంత తక్కువ సమయంలో అధిక ప్రాంతాలను సాగుచేసి పంటకోతలు జరపాలనీ శాస్త్రజ్ఞులు సలహా యిచ్చారు. ఆ విధంగా చేసినట్లయితే యీ గొంగళి పురుగుల రాసులకు గింజలపై బ్రతికే అవకాశం వుండదు. అవి కజకస్తాన్‌లోని విపరీతమైన చలికి నామరూపాలు లేకుండా నశించిపోతాయి.

తెగుళ్ళను నశింపచేసిన విషయంలో మరో ఉదాహరణ క్రిందటి సంవత్సరం మధ్యఆసియా,అజర్‌బైజాన్‌లమీదుగా విమానంలో వెళ్తున్నప్పుడు పత్తి పొలాల్లో ఎర్రని చుక్కలు అగుపించాయి. పట్లుపెట్టే తవుటి పురుగుల వల్లనే యీ చుక్కలు యేర్పడ్డాయి. ఈ పురుగులు అతిసూక్ష్మమైనవి. ఆకుల అడుగుభాగాన స్వయంగా సాలెపట్టు పెట్టుకొని ఆ పట్టులోనే అనేకం వృద్ధి చెందుతాయి.

ఈ కీటకాలచే దెబ్బతిన్న పత్తి మొక్కలు మామూలు రంగును కోల్పోయి ఎదగడం ఆగిపోయాయి. కాడలు యెండిపోయి ఆకులూ పత్తి పింజెలు రాలిపోయాయి. పత్తి పంటను ఈ తెగులునుండి కాపాడుకొనేందుకై రైతులు విశ్వప్రయత్నంచేశారు. కాని ప్రయోజనం లేకపోయింది.

ఈ విషయంలో కూడా రసాయన శాస్త్రం రైతులకు ఎంతో సహాయం చేసింది. శాస్త్రజ్ఞులు పత్తిపొలాలపై వందలాది ప్రయోగాలు చేశారు. చిట్టచివరికి ఫాస్‌ఫారిక్ బయోజెనిక్ మిశ్రమం యీ తెగులును నాశనం చేయగలదని నిరూపించారు. యీ పరాన్నభుక్కులను పూర్తిగా నిర్మూలించి సంపూర్ణవిజయాన్ని సాధించారు.

ఈ విపత్తు సూచించే దశలను అభినందించాలి. రైతులకు యీ తెగుళ్ళ విషయం ముందుగానే తెలుస్తుంది. అందువల్ల వారు పూర్తిగా సంసిద్ధులై తమ పంటలను నాశనంచేసే తెగుళ్లను నామరూపాలులేకుండా చేస్తారు.

— (మిహాయిల్ కాప్లిన్)

## కొత్తగూడెంలో కాలరీస్ గెస్టుహౌస్

కొత్తగూడెం, అక్టోబరు 21

ఇక్కడికి వచ్చే యాత్రికులకై సింగరేణి కాలరీస్‌వారు రూ. 4 లక్షలతో నిర్మించే మూడు అంతస్తుల భవనము పని ప్రారంభమైనది. ఇది రైల్వేస్టేషనుకు ఎదురుగా నిర్మింపబడుతున్నది.

## లియోపాల్డువిల్లి

లియోపాల్డువిల్లి, అక్టో 21

లియోపాల్డువిల్లి పట్టణ ప్రాంతములో ఆరు నెలలపాటు అత్యవసర పరిస్థితి ప్రకటింపబడింది.

## భువనగిరి మార్కెట్ వ్యాపారుల ప్రవర్తన

టర్నోవర్ టెక్సు రైతులనుండి వసూలు

భువనగిరి, అక్టోబరు 21

ప్రభుత్వము వారు మూడు లక్షల టర్నోవరు ఆస్తిగల వ్యాపారులపై టర్నోవరు టెక్సువిధించియుండిరి.అట్టి టర్నోవరు టెక్సువ్యాపారులు స్వయముగా ప్రభుత్వమునకు చెల్లించుకొనవలయును. దానికి భిన్నంగా మార్కెటుకు రైతులు తమవంటి ధాన్యములను విక్రయించుకొనుటకు వచ్చినపుడు వ్యాపారులు [కమీషను వారలు] మార్కెటు కమిటీకి పంపే తక్‌పట్టీలో వ్రాయకుండ రైతులకు ఇచ్చేతక్ పట్టీలేనుక భాగములో నూటికి ఇరువదిఐదు నయాపైసల చొప్పునవ్రాసి రైతులకు వేరేవిధముగదెప్పి వసూలు చేయడము జరుగుచున్నది. రైతులు యీ అక్రమవసూలుపట్ల ప్రభుత్వమును విమర్శించుచున్నారు. ఈటర్నోవరు టెక్సు వసూలు గందరగోళమును రైతులనుండి స్థానిక కాంగ్రెసువారు తెలుసుకొని మార్కెటు కమిటీ అధ్యక్షులవారి దృష్టికి తెచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంవర్ధక సమితి

ఆరవ వార్షిక సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 21

ది 18-10-1963 సం॥ సాయంకాలము 5 గం॥ లకు ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంవర్ధక సమితి ఆరవ వార్షికోత్సవము హైదరాబాదునందలి నియో మైసూరుకేఫ్ ఆవరణయందు శ్రీ నంబూరి శ్రీనివాసరావుగారి అధ్యక్షతను జరుపబడినది.

సభకు శ్రీయుతులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు, పద్మశ్రీ స్థానం నరసింహారావుగారు వాఙ్మయ బ్రహ్మ వడ్లమూడి గోపాలకృష్ణయ్య బోయిభీమన్న, పోతుకూచి సాంబశివరావు, కె. జానకిరామరాజు సాగిరాజు రామరాజు, బి. రామదాసు, శ్రీమతి బి. అన్నపూర్ణ చామర్తి రామారావు, కుమారి సి. యస్. జానకి, యం. నానాదాస్, డాక్టరు కూచిమంచి కేశవకుమార్, డాక్టరు యం. ఏ. ఖాన్ మొదలుగాగల ప్రముఖులు హాజరయి ఈ క్రింది తీర్మానములు ఆమోదించిరి.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు గారు చదివి సమర్పించిన గత సంవత్సర వార్షిక నివేదికను ఏకగ్రీవముగా ఆమోదించుచు తీర్మానించిరి.

2. మహాత్ముని ఆ దేశానుసారము భారత స్వాతంత్ర్యోద్యమములో పాల్గొని, భరతమాత దాస్య విముక్తికి అఖండ త్యాగములుచేసి కఠిన కారాగార శిక్షలననుభవించుటేగాక, గొప్ప రాజకీయవేత్తగా ఆంధ్రప్రదేశ్ అవతరణకు అవిరళ కృషిచేసి యావత్తు ఆంధ్ర ప్రజానీకమును తీర్చిదిద్దుటలో అఖండ సేవచేసిన కీర్తిశేషులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి అకాల మరణమునకు సంతాపము వెలిబుచ్చుచు తీర్మానించిరి.

కీర్తిశేషులు మంగిపూడి వెంకట శర్మగారి "నిరుద్ధ భారతము"ను పునర్ముద్రణ చేయించి సాంఘిక సంక్షేమ శాఖవారికి, ఇతరులకు అమ్మి ఆ నిధిని వారి కుటుంబమునకు యిచ్చుటకు అంగీకరించుచు ఈ కార్యక్రమ నిర్వహణకు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారికి అధికార మిచ్చుచు అంగీకరించుచు తీర్మానించిరి.

4. 1963 సం॥ డిసెంబరు అఖరు వారములో గ్రంథ రచన సాంస్కృతిక కార్యక్రమముల పోటీలు తాడేపల్లిగూడెం గ్రామములో ఏర్పాటు చేయుటకు అవసర చర్యలు గైకొనగలందులకు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగార్ని తీర్మానించిరి.

నూతనముగా ఈ క్రిందివారిని కార్యవర్గమునకు ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: నంబూరి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు: కోరాడనరసింహారావు, పులవర్తి సుబ్బారావు, శ్రీమతి ఈదర రాజేశ్వరమ్మ. కార్యదర్శి: బి. రామదాసు, సహాయ కార్యదర్శి: డి. ఆర్. ఎమ్. ఏ. ఖాన్, కోశాధికారి: తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి.

సభ్యులు: బోయిభీమన్న, కె. జానకిరామరాజు, ఎమ్. నానాదాసు, సాగిరాజు రామరాజు, కె.ని. నరసప్ప, వై. వి. రామిరెడ్డి, పి. సుందరం, వేమవరపు నరసింహారావు, ఎన్. వి. ఎస్. ప్రసాదరావు, బాబు ఆంజనేయులు, బి. వి. నరసింహారావు, డాక్టరు శంకర రామారావు, కె. సూర్యనారాయణగారు, వడ్లమూడి గోపాలకృష్ణయ్య.

## బెల్‌గ్రేడ్‌లోని భారతీయులదీక్ష

బెల్‌గ్రేడ్, అక్టోబరు 21

బెల్‌గ్రేడ్‌లో ఉన్న దాదాపు 40 మంది భారతీయ నివాసులు భారత జాతి సమైక్యతకు భారతదేశ రక్షణకు కృషి చేస్తామని దీక్ష తీసుకున్నారు.

# ఆర్థిక సమానత్వం ద్వారానే జాతీయ సమైక్యత

## దేశరక్షణ వ్యవస్థను పటిష్ఠము చేయాలని శ్రీ రఘురామయ్య వివరణ

సాగర్, అక్టోబరు 21

మన దేశములో జాతీయ రక్షణ వ్యవస్థను సమర్థముగా ఏర్పాటు చేయడములో జాతీయ సమైక్యతకుగల ప్రాధాన్యాన్ని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య వివరించారు.

సాగర్ విశ్వవిద్యాలయ ప్లానింగ్ కమిషన్ ఫోరంలో ప్రసంగిస్తూ చైనా ప్రమాదము దృష్ట్యా దేశరక్షణ శక్తిని పెంపొందించు కొనడములో జాతీయ సమైక్యతా ప్రాముఖ్యాన్ని ప్రత్యేకించి వివరించాల్సిన అవసరము లేదన్నారు. ఆర్థిక సమానత్వము లేనిది జాతీయ సమైక్యత సంభవము కాదని అందువల్ల ప్రణాళికాబద్ధముగా ఆర్థిక సమానత్వ సాధనకు కృషి జరుగుతోందన్నారు.

శ్రీ రఘురామయ్య చైనావల్ల ప్రమాదము ఒక్క భారత దేశానికే కాదని పూర్తి ఆగ్నేయ ఆసియాకు ఉన్నదన్నారు. చైనాతో మనకు ఏర్పడిన వివాదము ఇప్పట్లో పరిష్కారమయ్యేదికాదు. బహుశః ఈతరంవారి జీవిత కాలములోగూడా ఇది సాధ్యం కాబోదేమో? నని అన్నారు వీరు.


30 వ వారం! రీగల్
ప్రతిరోజు 2, 6, 9-45
ప్రతిరోజు ప్రత్యేక మ్యాట్నీ.
లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:
లవకుశ
—రమ్రియా విడుదల.

5 వ వారము
సదాశివ్ చిత్రాన్ :
బేగానా
నిర్మాత, దర్శకుడు : సదాశివ్ జె

## రవీంద్రనగర్ బాలాజీమహిళామండలి

సికింద్రాబాద్, అక్టోబరు 21

సీతాఫలమండి రవీంద్రనగరులో అక్టోబరు 6న జరిగిన బాలాజి మహిళా మండలి సర్వసభ్య సమావేశమందు 63-64సంవత్సరమునకు ఈ క్రిందివారు ఎన్నికయ్యారు. అధ్యక్షురాలు శ్రీమతి యన్. రమాబాయి, ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె.శారదాదేవి, కార్యదర్శి శ్రీమతి వినిల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి శ్రీమతి డి. రమాదేవి, ట్రెజరర్ శ్రీమతి మీనాక్షిదేవి, సభ్యులు శ్రీమతి కె. రాధ, శ్రీమతి శారదాదేవి, శ్రీమతి కుసుమ, శ్రీమతి సి.హెచ్.మంగమ్మ, శ్రీమతి అంజలి, శ్రీమతి వినిల అంజనేయులు అధ్యక్షతను జరిగిన సమావేశములో దసరా ఉత్సవసందర్భములో ఒక ప్రత్యేక చేతిపనుల కార్యక్రమము నిర్వహించుటకు మండలి కార్యనిర్వాహకవర్గము నిర్ణయించింది.

## డాక్టరు కిచ్లూ మృతికి సంతాపం

మాస్కో, అక్టోబరు 21

ప్రముఖ శాంతియోధుడు, ప్రజానాయకుడైన డాక్టరు సైఫుద్దీన్ కిచ్లూ మృతికి సోవియట్ శాంతిసంఘం అఖిలభారత శాంతి సంఘానికొక సంతాప సందేశము పంపింది. "ఈభారత ప్రజల సుపుత్రుడు శాంతి, దేశాల మధ్య మైత్రి అనే లక్ష్యసాధనకై తన జీవితాన్ని ధారపోశారు. సోవియట్ శాంతి యోధులు ఆయనను సర్వదా స్మరిస్తారు" అని వుంది సందేశములో.

అంతర్జాతీయ లెనిన్ శాంతి బహుమతి కమిటీ అధ్యక్షుడు అకెడిమీషియన్ దిమిత్రీ స్కోబెల్సిన్ కూడా అఖిలభారత శాంతి సంఘానికొక సంతాప సందేశము పంపేరు.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు
పునర్జన్మ
నిర్మాత: చిలుకూరి సుబ్బారావు × దర్శకుడు: ప్రకాష్
దీపక్ - హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30.

## తాటి, ఈతచెట్ల హక్కైమాలికాన పంపకంలో జాప్యం

రామన్నపేట, అక్టో 21

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకాలోని రైతులకు అబ్కారి తాటి, ఈతచెట్ల హక్కైమాలికానా రకము. 1961-62 మరియు 63ది రెండు సంవత్సరాలనుండి పంపకము చెయ్యక రామన్నపేట తహశీలు అధికారులు జాప్యం చేసినారు. రెండు సంవత్సరములు నుండి ఎంతో మంది రైతులు, రాజకీయనాయకులు వెళ్ళి అడిగినా సరియైన జవాబు ఇచ్చుట లేదు.

రామన్నపేట తాలూకా ప్రాంతం కరువులో రాయలసీమను పోలియున్నది. వర్షాలపైననే ఎక్కువ మెట్ట పంటలు పండును. ఈ సంవతర్సము వర్షాలు లేక పైరులు పూర్తిగా దెబ్బతిన్నవి. రైతులకు చేతిలో చిల్లిగవ్వ లేక బాధపడుచున్నారు. యిట్టి పరిస్థితిలో ప్రభుత్వం వెంటనే సంబంధించిన అధికారులకు వ్రాసి తాటి, ఈతచెట్ల హక్కైమాలికాన డబ్బులు వెంటనే పంపకం చేయించవలెను.

## హైదరాబాదు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ

హైదరాబాద్, అక్టోబరు 21

హైదరాబాదు మున్సిపల్ కాంగ్రెసు పార్టీలోగల సభ్యుల సంఖ్య ఇప్పుడు 73 కు పెరిగింది.

## కైరోలోని భారతీయులదీక్ష

కైరో, అక్టోబరు 21

ఐక్యఅరబ్ రిపబ్లికురాజధాని కైరోలోని భారతీయులు జాతీయ సమైక్యతాదినాన్ని నిన్న జరుపుకున్నారు. ఈ సందర్భముగా ప్రధాని నెహ్రూ దేశానికిచ్చిన సందేశాన్ని చదివి వినిపించారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం

విజయవాడ, అక్టో 21

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం యొక్క సర్వసభ్య పాలకవర్గ సమావేశములు 3-11-63వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలనుండి పటమట లంక (విజయవాడ)లోని శ్రీ సర్వోత్తమ భవనమందు జరుగును.

## బస్సునదిలోపడి 8 మందిమృతి

అంకారా, అక్టో 21

టర్కీ యొక్క నల్లసముద్రపు కోస్తా భాగములో ఒక ప్రయాణికుల బస్సు నదిలో పడి 8 మంది చనిపోయారు, 22 మంది గాయపడినారు.

అంజలి — సికింద్రాబాద్
బసంత్ — హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-15, 9-30.
దక్షిణ భారతంలో
మేటి తార
శ్రీమతి సావిత్రి
మహాభారత కథానాయకి
ద్రౌపదిగా
నటించింది!



రాజ్యం పిక్చర్స్...
నాదీ నీకాలు
మనసు పూర్వ తంలోని వివాటపత్రం
మరియు
శ్రీ రామా - వరంగల్
—నవయుగ విడుదల.

EditedPrinted and Published by N.Narotham Reddy M. A. for the Golkonda PublicationsLtd at Golkonda Printing Press, Hyderabad, A. P

# నల్లగొండ జిల్లాలో అనావృష్టి

## మాగి వరిపైరులకు తీవ్రనష్టం

(గోలకొండపత్రిక విలేఖరి,)

నల్లగొండ, అక్టోబర్ 21

నల్లగొండజిల్లా పరిషత్ విద్యాస్థాయిసంఘ సమావేశం జిల్లాకలెక్టరు శ్రీ కె. బిలాల్ అధ్యక్షతన జరిగినది. కలెక్టరు ఈసమావేశములో పాఠశాల భవనాలపై ఒక సమీక్ష చేశారు. రాష్ట్రప్రభుత్వము తెలంగాణ అదనపు నిధులనుండి నల్లగొండజిల్లాలో పాఠశాల భవనాల నిర్మాణమునకు గాను రెండులక్షల రూపాయలు కేటాయించినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భముగా 105 క్లాసురూముల నిర్మాణం జరిగే అవకాశం కలదన్నారు. ఆడపిల్లల విద్యావిషయములో ప్రత్యేక శ్రద్ధ గైకొనబడునని తెలియజేశారు. మిర్యాలగూడెం, సూర్యాపేట, హుజూరునగర్, బాలికోన్నత పాఠశాలల ఏర్పాటుకు స్థాయి సంఘం 80వేల రూపాయలు మంజూరుచేసింది.

చిట్యాలగ్రామ పంచాయతి కమిటీ 100 శాతం పన్నులు వసూలుచేసినట్లు పంచాయతి అధ్యక్షులు శ్రీ యిమ్మడి నరుసయ్య పత్రికా విలేఖరులకు తెలిపారు.

### మిర్యాలగూడెంలో కంపోస్టు వారోత్సవాలు

మిర్యాలగూడెం సమితిలో కంపోస్టు వారోత్సవంజరిగినది. ఈసందర్భంలో 180కంపోస్టు గుంతలు త్రవ్వబడినట్లు తెలియుచున్నది. మునుగోడ్ పంచాయతిసమితి అధ్యక్షులు తమ పాదయాత్రలో 16 గ్రామాలను సందర్శించినట్లుగా తెలిసినది. గ్రామీణులు వారిసమస్యలను చెప్పుకొనగా వాటినిఅక్కడిక్కడేపరిష్కరించడము జరిగినది.

## మాగి, వరిపైరులకు తీవ్రనష్టం

నల్లగొండ జిల్లాలోని కొన్ని గ్రామాలు మినహా చాలా గ్రామాలలో అనావృష్టివలన పైరులు పూర్తిగా దెబ్బతిని పోవుచున్నవి. బావులలో పొలాలకు నీరు సంతృప్తికరంగా లభించనందువలన పూడికలు నిర్విరామంగా తీయుచున్నారు. ప్రతి సం॥లో బయళ్ళలో పచ్చిక నిగనిగ లాడుచుండెడిది. కాని ఈ సం॥లో వేసవికాలమువలె ఉండటములో పశుగ్రాసానికి కటకట జరుగుచున్నది. వర్షాభావంవలనచాలా గ్రామాలలో పేరుసెనగ పైరులు తీవ్రనష్టానికి గురియయినట్లుగా తెలియుచున్నది. బావులలో పూడికలు తీయడానికి రైతులకు ఋణాలిచ్చేసౌకర్యం ప్రభుత్వము కల్పించవలెనని కోరబడుచున్నది.

### రామన్నపేటలో హాల్లర్ యజమానుల మహాసభ

రామన్నపేటలో 20వ తేదీన రామన్నపేటతాలుకాహాల్లరుయజమానులమహాసభజరుగును.ఈసమావేశంలో హాల్లరు లైసెన్సులు పొందుటలో ఎదురవుచున్న బాధక బాధకాలు సమగ్రంగా చర్చింపబడునని సమావేశం కన్వీనరు శ్రీ ఓ మల్లారెడ్డి మా విలేఖరికి తెలియజేశారు. రామన్నపేట తాలూకాలో సుమారు 100 హాల్లర్లు సీలువేయబడటంవలన ఈ వృత్తిపై ఆధారపడేవారు తీవ్రమయిన ఆర్థిక సంక్షోభానికి గురిఅవుచున్నారు.

## కేంద్ర సహకార బ్యాంకుల నిబంధనా వళికి సవరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 21

సహకార మార్కెటింగు, ప్రాసెసింగు సంఘాలకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తణఖాలేకుండా యిచ్చే అప్పులకు హామీ వుండేందుకు వీలుగా కేంద్ర సహకార బ్యాంకుల నిబంధనావళిలో తగు మార్పులు చేయవలసిందని కేంద్ర సమాజవికాస, సహకార మంత్రిత్వశాఖ రాష్ట్రాలలోని సహకార సంఘాల రిజిస్ట్రారులను కోరింది.

కేంద్ర సహకార బ్యాంకుల హామీపై తణఖా లేకుండా అప్పులివ్వడంలో ఎదుర్కొవలసివచ్చే యిబ్బందులను స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా యీ మధ్య కేంద్ర సమాజవికాస. సహకార మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువచ్చింది కేంద్ర సహకార బ్యాంకుల నిబంధనావళిలో వాటికి హామీ వుండే అధికారాన్నిచ్చే నిబంధన లేకపోవడం వలనే యీ యిబ్బంది ఏర్పడింది.

అయితే, యిందుకు సంబంధించిన నిబంధనావళులు అన్ని రాష్ట్రాలలోనూ ఒకేవిధంగా లేవు. ఉదాహరణకు, మహారాష్ట్ర, అస్సాం రాష్ట్రాలలో కేంద్ర సహకార బ్యాంకుల నిబంధనావళిలో అప్పులకు హామీ వుండేందుకు అధికారాన్నిచ్చే నిబంధన వుంది.

అందుకే, యిట్టి హామీ వుండేందుకు కేంద్ర సహకార బ్యాంకులు తగు అధికారం సంక్రమించేటట్లు వాటి నిబంధనావళిలో తగుమార్పులుచేయవలసిందని కేంద్ర సమాజ, సహకార మంత్రిత్వశాఖ రాష్ట్రాలలోని సహకార సంఘాల రిజిస్ట్రారులను కోరింది.

## జాతీయ ఆభరణాల ప్రదర్శనం

### న్యూఢిల్లీలో నవంబరు 1టవ తేదీనుంచీ 10వ తేదీవరకూ

న్యూఢిల్లీ, అక్టోబరు 21

ఆభరణాల జాతీయ ప్రదర్శనం నవంబరు 1టవ తేదీనుంచి పదవ తేదీ వరకూ న్యూఢిల్లీలో నిర్వహిస్తారు. చేతివృత్తుల అఖిలభారత సంస్థ ఆ ప్రదర్శనాన్ని నిర్వహిస్తున్నది. వివిధ రాష్ట్రాలలోని సంప్రదాయ సిద్ధమైన ఆభరణాలు, ముఖ్యంగా బంగారం ఆభరణాలకంటె యితర లోహాలతో తయారైన ఆభరణాలకు ఈ ప్రదర్శనంలో ప్రాముఖ్యం యిస్తారు.

సంప్రదాయసిద్ధమైన ఆభరణాలను బహుళ ప్రచారంలోకి తేవడానికి ఈ సంస్థ రెండేళ్ళ నుంచీ కృషిచేస్తున్నది. ఆ కృషి ఫలితంగా సంప్రదాయసిద్ధమైనవీ, జానపదులు ధరించేవీ, ఆభరణాలను పునరుద్ధరించడం సాధ్యపడింది. భారతీయ ఆభరణాలకు విదేశాలలో సైతం గిరాకీ పెరగడం ఆభరణాలకు బంగారంకంటె యితర లోహాలను ఎక్కువగా వాడుక చేయడం జరుగుతోందంటే ఈ సంస్థ యొక్క కృషి ఫలితమే. ఇంతకుముందు బంగారం, ఆభరణాలు మాత్రమే వుండేవి. ఇప్పుడు వెండి, ఇత్తడి, రాగి, ఆభరణాలు తయారవుతున్నాయి. ప్రాచీన కాలంనుంచీ వెండితో చేసే ఆభరణాలు యిప్పుడు అంతకంటె తక్కువ ఖరీదు లోహాలతో తయారవుతున్నాయి.

ఢిల్లీలో ముగిసిన తర్వాత ఈ ప్రదర్శనం రాష్ట్ర రాజధానీ నగరాలన్నింటిలోనూ నిర్వహిస్తారు. ఈ ప్రదర్శనంలోని ఆభరణాలలో బహు జనాదరణ పొందిన ఆభరణాలు ప్రజలకు విక్రయిస్తారు.

## క్రొత్త ఎయిర్ మెయిల్ తపాలాకార్డులు, ఏరోగ్రాములు

న్యూఢిల్లీ, అక్టో 21

విదేశాలకు పంపటానికి ఉద్దేశించిన క్రొత్త ఏర్ మెయిల్ తపాలాకార్డులనూ, ఏరోగ్రాములనూ నవంబరు 1 వ తేదీ నుంచి జారీచేస్తారు. రూ 0.45 న. పై, రూ 0.55 న. పై ఖరీదుచేసే వీటిని ఆ తేదీనుంచే ప్రజలకు విక్రయిస్తారు.

విదేశాలకు పంపటానికి ఉద్దేశించిన ఏర్ మెయిల్ తపాలాకార్డులకూ ఏరోగ్రాములకూ ఈనెల 1 వ తేదీనుంచి పరికితి తపాలా రేట్లను ప్రవేశపెట్టినందువల్ల ఈచర్య తీసుకోటమైంది ఈ తపాలాకార్డులనూ, ఏరోగ్రాములనూ మొదట్లో పెద్ద కేంద్రాలు నాల్గింటిలోనే, అంటే బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీ కేంద్రాలలోనే విక్రయిస్తారు. ఆ తర్వాత వీటిని యితర కేంద్రాలలోగూడా విక్రయించడము జరుగుతుంది.

## వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలి

న్యూఢిల్లీ, అక్టో 21

వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా సంస్థ సమావేశం ఈ నెల 24వ తేదీన ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షత క్రింద జరుగుతుంది ఈ సంస్థలో ప్రముఖ శాస్త్రవేత్తలూ, పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ శాఖల ప్రతినిధులూ మొత్తం 41 మంది సభ్యులున్నారు. జాతీయ ప్రయోగ కేంద్రాలూ, కొత్త పరిశోధనా ప్రాజెక్టులూ, విశ్వవిద్యాలయాలూ, యితర పరిశోధనాసంస్థలూ కొనసాగించే పరిశీలనా కార్యక్రమాలకు గ్రాంట్లు మొదలైన విషయాలపై ఈ సంస్థ వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలి పాలకవర్గానికి సలహాయిస్తుంది. ఈ సంస్థ చేసిన సిఫార్సులను మరునాడు జరిగే పాలకవర్గ సమావేశంలో పరిశీలిస్తారు. ఆ సమావేశానికికూడ ప్రధాన మంత్రి అధ్యక్షత వహిస్తారు.

## సుకుమా విజ్ఞప్తి

అక్రా, అక్టోబరు 21

అల్జీరియాతో ఎర్పడిన సరిహద్దు వివాదములో యుద్ధ విరమణకైఘనా అధ్యక్షులు సుకుమా చేసిన విజ్ఞప్తిని మొరాక్కో రాజు హుసేన్ ఆమోదించారు.

## అంతర్జాతీయ వాణిజ్య మండలి

### పాలకశాఖ డైరెక్టర్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, అక్టో 21

అంతర్జాతీయ వాణిజ్య మండలి పాలక వ్యవహారాల డైరెక్టరు ఎల్. ఆర్, డూపేస్నే ఈ ఉదయం ఢిల్లీకి వచ్చారు; ఆయన ఇక్కడ వారం దినాలుంటారు.

అంతర్జాతీయ వాణిజ్య మండలి కేంద్ర కార్యాలయం ప్యారిస్‌లో ఉంది. ఈ సంస్థకు ఐక్యరాజ్య సమితితో ఉన్నత సలహా స్థాయి ఉంది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 6 నుండి 12 వ తేదీ వరకూ అంతర్జాతీయ వాణిజ్య మండలి సమావేశాలు ఢిల్లీలో జరుగనున్నాయి. ఈ సమావేశాలకు భారత వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ భరత్‌రాం అధ్యక్షత వహిస్తారు.

అంతర్జాతీయ వాణిజ్య మండలిలో 60 దేశాలకు ప్రాతినిధ్యం ఉంది.

## రష్యాలో భారతీయ విద్యావేత్తలు

మాస్కో, అక్టో 21

సోవియట్ విద్యాముఖ్యత్వ శాఖ ఆహ్వానాన్ని పురస్కరించుకొని, పూనా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య దత్తావతన పోద్దార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డాక్టర్ దిన్నపాటి సదాశివరెడ్డి మాస్కోకు వచ్చారు.

మాస్కో కు రావడానికిముందు వారు తాష్కెంట్‌లో నాలుగు రోజులూ, ఆష్కాబాద్‌లో మూడు రోజులూవుండి అక్కడి విశ్వవిద్యాలయాలలోనూ విద్యాసంస్థలలోనూ బోధనా పద్ధతులను గురించి తెలుసుకున్నారు. ఆష్కాబాదులో తుర్కుమేనియన్ విశ్వవిద్యాలయ విద్యార్థులూ అధ్యాపకులూ జాతీయ మహాకవి ముక్తుంకులీ రచనల సంపుటాన్నీ, ప్రసిద్ధ తుర్కుమేనియన్ పండితుడు బోరిస్‌స్మిర్నోవ్ అనువదించిన మహాభారత గ్రంథాన్ని భారతీయ అతిథులకు బహూకరించారు.

మాస్కో సందర్శనానంతరం వారు లెనిన్‌గ్రాడ్‌కువెళ్ళి సోవియట్ ఉన్నత విద్యాలయాలను చూస్తున్నారు.

## జెకోస్లావేకియాతో వాణిజ్య ఒప్పందం

### వచ్చేవారంలో ఢిల్లీలో తుది సమాలోచనలు

న్యూఢిల్లీ, అక్టో 21

జెకోస్లావేకియా- భారతదేశాల మధ్య ఐదేళ్ళ వాణిజ్య ఒప్పందాన్ని గురించిన అంతిమ సమాలోచనలు వచ్చే వారంలో ఢిల్లీలో జరుగుతాయి.

అక్టోబరు 28వ తేదీన జెకోస్లావేకియా విదేశీ వాణిజ్య వ్యవహారాల మంత్రి ఎఫ్. హామౌజ్ అధికారుల బృందంతో పాటు చర్చలకై ఢిల్లీ రానున్నాడు.

ప్రస్తుతంఉన్న వాణిజ్య ఒప్పందం 1963 ఆఖరుతో ముగుస్తుంది.

# దక్షిణాఫ్రికా జాతి విద్వేషులకు చైనా మద్దతు

ఈనాడు వలస విధానాన్ని నిర్మూలించాలని ప్రపంచంలోని ప్రజలంతా కోరుతున్నారు. ఆఫ్రికాలో వలస విధానానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాన్ని సోవియట్ దేశమూ, యితర సామ్యవాద దేశాలు, శాంతికాముక శక్తులన్నీ బలపరుస్తున్నాయి.

వలస వ్యవస్థ నిర్మూలనకయి ఆఫ్రికన్ ప్రజలు సాగిస్తున్న పోరాటం ఘనవిజయాలు సాధించింది. ఒకప్పుడు వలసలుగా వున్న దేశాలలో అత్యధిక సంఖ్యాకదేశాలు స్వతంత్రమయాయి. అయినప్పటికీ యింకా 5 కోట్ల ప్రజలు వలస దాస్యంలో వున్నారు. అందుకనే వలసవిధానాన్ని పూర్తిగా నిర్మూలించాలని సోవియట్ దేశం జనరల్ అసెంబ్లీ 18వ సమావేశంలో గట్టిగా నొక్కిచెప్పింది.

అంగోలా, పోర్చుగీసుగినీ, మొజాంబిక్, దక్షిణాఫ్రికా రిపబ్లికుల విముక్తి పోరాటానికి ఆఫ్రికా ప్రజలు అంతా సాయపడుతున్నారు. పోర్చుగల్, దక్షిణాఫ్రికా దేశాలతో వ్యాపారం చేయడం మానివేయాలని అడ్డిస్ అబాబాలో జరిగిన (1963మే) ఆఫ్రికన్ దేశాల ప్రభుత్వాధిపతుల సమావేశం నిర్ణయించింది. జాతి విద్వేషులతో వ్యాపారాన్నిబహిష్కరించాలని ప్రపంచంలో చాలా దేశాలు నొక్కి చెబుతున్నాయి.

అనేక ఆఫ్రికన్ దేశాల నాయకులు దీనిని ఆచరణలో కూడా పెడుతున్నారు. సంయుక్త అరబ్ రిపబ్లిక్ దక్షిణాఫ్రికా రిపబ్లికుతో దౌత్య సంబంధాలూ, ఆర్థిక వాణిజ్య సంబంధాలు తెగతెంపులు చేసుకుంది; టాంగనీకా ప్రభుత్వం కూడా దక్షిణాఫ్రికా రిపబ్లికుతో వ్యాపారం ఆపివేసింది. ఇతర దేశాలు కూడా వ్యాపారం తగ్గించివేస్తున్నాయి. అంతేకాదు, కొన్ని ఆఫ్రికన్ దేశాలు దక్షిణాఫ్రికా విమానాలను తమ విమానాశ్రయాలలో దిగనివ్వడంలేదు, దక్షిణాఫ్రికన్ జాతి విద్వేషులను తమ దేశాలలోకి రానివ్వడంతేదు.

దక్షిణాఫ్రికాపట్ల ఆర్థిక దిగ్బంధం ప్రకటించబడింది. ఆఫ్రికన్ ప్రజలు తీసుకుంటున్న యీ చర్యలను అనేక ఆసియా, యూరప్ దేశాలు బలపరుస్తున్నాయి. సోవియటుదేశం దక్షిణాఫ్రికాతో వాణిజ్యం నిలిపివేసింది.

ఈ బహిష్కరణ ఫలితంగా దక్షిణాఫ్రికన్ ఎగుమతులు బాగా తగ్గిపోయాయి.

అయితే దక్షిణాఫ్రికాను బహిష్కరించే విషయంలో చైనా భిన్నమైన వైఖరిని అవలంబించింది. ఇటీవలి మాసాలలో పెకింగ్, దక్షిణాఫ్రికాతో వ్యాపారం ప్రారంభించి చురుగ్గా సాగిస్తూంది. 1963 తొలి మూడు మాసాలలో దక్షిణాఫ్రికా చైనాకు సుమారు 60 లక్షల డాలర్ల విలువగల సరుకులను ఎగుమతి చేసిందని జోహెన్నెస్‌బర్గునుండి వెలువడే "సండేటైమ్స్" పత్రిక ప్రచురించింది. 1962 తొలిమూడు మాసాలలో యీ రెండు దేశాలమధ్య అసలు వ్యాపారమేలేదు.

ఆఫ్రికన్ ప్రజల విధానానికి విరుద్ధంగా చైనా ప్రభుత్వం దక్షిణాఫ్రికాతో జోరుగా వ్యాపారం ప్రారంభించడానికి కారణమేమిటి?

ఒకకోటి మంది ప్రజలను పీడిస్తున్న దక్షిణాఫ్రికా జాతి విద్వేషకులకు బుద్ధిచెప్పడానికి ఉద్దేశించబడిన ఆర్థిక దిగ్బంధాన్ని ఉల్లంఘించి జాతి విద్వేషకులకు అండగా నిలిచినందుకు ఆఫ్రికన్ దేశాలు చైనాకు కృతజ్ఞత తెలుపుకుంటాయా? దక్షిణాఫ్రికా నుండి చైనా కొంటున్న వస్తువులు యితర ఆఫ్రికన్ దేశాలవద్దలేవా? ఉన్నాయి, ఆఫ్రికన్‌దేశాలలో రాగి, సీసం, వజ్రాలు మొదలైన సరకులన్నీ వున్నాయి. కాని పెకింగ్ ప్రభుత్వం యీ వస్తువులను దక్షిణాఫ్రికానుండే కొంటూ ఆర్థిక దిగ్బంధాన్ని విచ్ఛిన్నం చేయడానికి దానికి తోడ్పడతూంది.

దక్షిణాఫ్రికాతో వ్యాపారం చెయ్యడమంటే జాతి విద్వేషాన్ని బలపరచడమేనని, ఆఫ్రికన్ ప్రజలను పీడించే ప్రభుత్వాన్ని బలపరచడమేనని, అటువంటి వ్యాపారం సమర్థించలేలేదని కొన్నాళ్ళక్రితం కెన్యా న్యాయ శాఖా మంత్రి టామ్ మొబోయా అన్నారు.

ఘోరమైన పదజాలంతో వలస విధానానికి నిప్పులుకక్కే చైనా నాయకులు చేస్తున్న యీ పనిని అసలే సమర్థించడానికి వీలులేదు. ఆఫ్రికా ప్రజల పోరాటానికి మద్దతు యివ్వడంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని చైనా ప్రతినిధివర్గ నాయకుడు మోషీ మహాసభలో బల్లగుద్ది చెప్పేడు.

అయితే నిర్దిష్ట చర్యలంటే చైనా నాయకుల అభిప్రాయమేమిటి? దక్షిణాఫ్రికన్ జాతి విద్వేషులతో వ్యాపారంచేయడం వలస విధాన నిర్మూలనకు ఒక మార్గమని వారు భావిస్తున్నారా? లేక తమ దుశ్చర్యలను కప్పిపుచ్చుకునేందుకలాంటి గంభీరమైన విప్లవ పదజాలం ప్రయోగిస్తున్నారా? ఇంతకంటె మోసం చేసే యింకేమైనా వుందా?

చైనా నాయకులు వల్లించే తియ్యటి మాటలలోని నిజానిజాలు ఆఫ్రికన్ ప్రజలు గమనిస్తున్నారు. ఎందుకంటే దక్షిణాఫ్రికా వ్యాపారలెక్కలే నిజాన్ని వెల్లడిస్తున్నాయి.

—(వి. కాటిన్)

## సింకియాంగ్‌లో తిరుగుబాటు పూర్వాపరాలు

సింకియాంగ్‌లో తిరుగుబాటు సంభవించినదనీ, అక్కడి ముస్లిములలో అసంతృప్తి ప్రబలి హెచ్చుసంఖ్యలో సోవియటు యూనియన్‌కు తరలివెళ్లారనీ, చైనా ఆ ప్రాంతంలో తమపైనికులను విశేషంగా కేంద్రీకరించినదనీ, చైనా-రష్యా సరిహద్దున మధ్య ఆసియాలోవున్న సోవియట్ రిపబ్లికులకు చెందిన ప్రాంతాలు తమవని చైనా ప్రకటించినదనీ వార్తలు పొక్కడంతో ఇటీవల సింకియాంగ్‌కు క్రొత్త ప్రాముఖ్యం వచ్చింది.

చైనా నైరృతి ప్రాంతంలోని సింకియాంగ్ యుఘర్ స్వయంపాలిత ప్రాంతం విస్తీర్ణం 7,00,000 చదరపు మైళ్ళు. అక్కడిహాన్సుజాతి వారికంటె అల్పసంఖ్యాక వర్గాలవారే ఎక్కువమంది వున్నారు. సింకియాంగ్‌లో 13 జాతీయ అల్పసంఖ్యాకవర్గాలకుచెందిన 50 లక్షలమంది ప్రజలున్నారని నవచైనా వార్తాసంస్థ 1962 జూన్ 2 వ తేదీన వెల్లడించింది. 1962 అక్టోబరు 25నతేదీన అదేవార్తాసంస్థ ఆ స్వయంపాలితప్రాంతం జనాభా 70 లక్షలని పేర్కొన్నది.

అక్కడి జనాభాలో యఘుర్ ముస్లిములు, టర్కీ భాష మాట్లాడే కిర్‌ఘీలు ఉజ్‌బెకులు, టార్టార్లు, కజఖులు వున్నారు. వారిది రష్యాకు చెందిన కేంద్రీ అసియా రిపబ్లికులయిన కజఖస్థాన్, టార్జికిస్థాన్, కిర్గీజియాలలోని ముస్లింలతో సాంస్కృతికంగానూ, మత విషయకంగానూ శతాబ్దాలుగా సన్నిహిత సంబంధాలున్నాయి.

కమ్యూనిస్టు ప్రభుత్వం 1949లో చైనాలో అధికారంలోకి వచ్చినప్పటినుంచీ సింకియాంగ్ వారికి పక్కలో బల్లెం మాదిరిగానే వుంది. ఆ ప్రాంతంలోని ముస్లిములకు సోవియటు యూనియన్‌కు చెందిన కేంద్రఆసియా రిపబ్లికులలోని ముస్లింలతో మత, సాంస్కృతిక సంబంధాలు హెచ్చుగా వున్నందునా, చైనాపాలకులు అమలు జరిపిన వలసచర్యలవల్లనూ, అక్కడి ముస్లిములు ఆదపాదడపా ఆ రిపబ్లికులకు వలసవెళ్ళడం జరుగుతూనే వుంది- ముస్లిములు హెచ్చుసంఖ్యలో సింకియాంగ్‌నుంచి తరలిపోవడానికిగల అసలుకారణాన్ని చైనాకప్పిపుచ్చి పైపెచ్చుసోవియటు రష్యాను నిందించడం ప్రారంభించింది. చైనాపాలకులు అక్కడి ముస్లిములపట్ల ప్రదర్శిస్తున్న దమననీతి, జాహ్ము పరిస్థితులు, స్వేచ్ఛాజీవితం కోసం తహతహ అసలు కారణాలు.

సింకియాంగు కమ్యూనిస్టు చైనా పాలనక్రిందకు వచ్చినప్పటినుంచీ, మత విషయకంగా అక్కడి ముస్లిములను హింసించి ముస్లిములు, హాన్స్‌జాతి చైనీయుల మధ్యగల సాంస్కృతిక విభేదాలను తొలగించడానికి, హాన్స్‌జాతి వారిని అక్కడికి రప్పించి వారితో ముస్లిములు అంతర్వివాహాలు చేసుకోవాలని బలవంతపెట్టసాగింది. మతపరంగా విశేష గౌరవముగల ముస్లిములు ఈ విధానాన్ని ఏవగించుకున్నారు. వలసవచ్చిన హాన్సుజాతి వారిలో 2,00,000 మంది మాజీ సైనికులున్నారు. వారందరినీ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలోనూ, ప్రభుత్వ కార్యాలయాలలోనూ యితరత్రానూ ఉద్యోగాలలో పెట్టారు. సింకియాంగ్‌లో ఈవలస దార్లదేపెత్తనం.

తమ అసంతృప్తిని వ్యక్తపరచడానికి సింకియాంగు ముస్లిములు 1954 డిసెంబరులోనూ, 1956 మార్చిలోనూ 1958లోనూ, 1961లోనూ తిరుగుబాటులు చేశారు. స్వతంత్ర తూర్పు టర్కిస్తాన్ రిపబ్లికు (ఇదే ఆ ప్రాంతపు యిదివరకటి పేరు)ను స్థాపించడం 1931లో జరిగిన తిరుగుబాటు ఉద్దేశ్యం అయితే, 1962 జూలైలో ఇలీకజక్ రాజధాని ఐనింగులోనూ, దానికి 220 మైళ్ళ దూరంలో వున్న జాచెంగు పట్టణంలోనూ భారీయెత్తున తిరుగుబాటు జరిగింది, ఈ తిరుగుబాటుకు ఒక కారణం యీ ప్రాంతం నుంచి దేశంలోని యితర ప్రాంతాలకు ఆహారధాన్యాలను ఎగుమతిచేయడము, అందువల్ల ఆ ప్రాంతములో ఆహారపదార్థాలకు కొరతఏర్పడడమూ

ఈ తిరుగుబాటులో అల్పసంఖ్యాక వర్గాలకుచెందిన కార్మికులుతుప్పాంట్టు చమురుగనులలో పనిచేసి అధిక సంఖ్యతో వలసపోవడంవల్ల తీవ్రపరిస్థితి ఏర్పడింది. ఆచమురుగనిలో కార్మికుల సంఖ్య 1959 లో 15 వేలనుంచి 1962 అక్టోబరులో 10 వేలకు తగ్గింది అందువల్ల, చమురుగనిలో ఉత్పత్తి 1960 తరువాత కనీసం 25 శాతము తగ్గిందని అంచనా.

ఈ కేంద్రాలన్నిటికీ అత్యంత సంతుళితమైన మండలం ఇలీ. 1870 లో రష్యనులు దీనిని స్వాధీనపరుచున్నారు. కాని, చైనా 1881 లో దానిని పాక్షికంగా వశపరుచుకుంది. 1933-1944 సంవత్సరాల మధ్య సింకియాంగు స్వతంత్ర గవర్నరు చైనా ప్రభుత్వ వ్యతిరేక విధానాన్ని అనుసరించారు. 1944లో ఇలీలో మరో తిరుగుబాటు జరిగింది. తూర్పు టర్కిస్తాన్ స్థాపించబడింది.

అయిదు సంవత్సరాల అనంతరం, అంటే పెకింగులో ప్రస్తుత పాలక వ్యవస్థ అధికారంలోకి వచ్చిన తరువాత చైనా సైన్యాలు సింకియాంగ్‌ను వశపరుచుకున్నాయి. తూర్పు టర్కిస్తాన్ రిపబ్లికు చైనా అధికారం క్రిందికితీసుకురావడంలో పెకింగుపాలక వ్యవస్థకు సోవియటు ప్రభుత్వము సహాయపడింది. అది సింకియాంగ్‌లో కలపబడింది. పెకింగు ఆ ప్రాంతాన్ని లాంఛనంగా పాలిస్తోంది.

## సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి నియామకం

### వచ్చే ఫిబ్రవరి 1నుండి రిటైరయ్యే శ్రీసిన్హాస్థానే శ్రీ గజేంద్రగడకర్

న్యూఢిల్లీ, అక్టో 21

భారత ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ బి, పి, సిన్హా స్థానే 1964 ఫిబ్రవరి 1వ తేదీ నుండి శ్రీ పి. బి. గజేంద్ర గడకరు నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. స